17.3.52

THE ANDHRA PATRIKA-MADRAS.

ఆంధ్రగ్రంథమాల పుస్తకములు

శ్రీ భగవద్గీత—కొ. నాగేశ్వరరావుగారు	4—0—0
ఆంధ్ర వాఙ్మయ చరిత్ర—కొ. నాగేశ్వరరావుగారు	2—0—0
పండితారాధ్య చరిత్ర—పా. సోమనాథుడు	5—0—0
భగవద్గీత (సంస్కృతము)—బె. రామారావుగారి వ్యాఖ్యా సముతో 1-వ సంపుటముమాత్రమే ఉన్నది. సంపుటము 1-కి	1—8—0
అళియరామ భూపాలుడు—టి. శివశంకరంగారు	1—0—0
(భీష్ముడు నాటకము)—పొ. పిచ్చిరెడ్డిగారు (Old copy)	1—0—0

ఆంధ్రపత్రిక

4

కృషీవల విజయము	0—8—0
నిరుద్ధ భారతము—మం. వెంకటశర్మగారు	0—8—0
హోలికోద్ధారము—(ప్ర) శేషాద్రి శర్మగారు	0—4—0
మానవ స్వత్వములు—థామస్ పెయిన్	0—4—0
మహాభారతము (ఉద్యోగపర్వం)	1—0—0

ప్యాకింగు, పోస్టేజి ప్రత్యేకము.
(రైల్వే పార్శలుగా పంపవలసినచో దగ్గర రైల్వేస్టేషను తెలియవలయును.)
మా నేజరు, ఆంధ్రగ్రంథమాల.
7, తంబుచెట్టి వీధి — జి. టి. మదరాసు.

Regd No. M, 1118 సంపుటం 38. సంచిక 340 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. సోమవారం 17-3-1952 వెల 1 అణా. హోలీ 0-1-2.

30.3.53 STATE LIBRARY HYDERABAD

వేరుశనగ నూనెపై నిన్నటినుంచి ఎగుమతిసుంకాలు రద్దు

వచ్చే నెలనుంచీ మేలిరకం వస్త్రాలధరల తగ్గుదల

భారతప్రభుత్వ వాణిజ్యశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 15: మేలివస్త్రాలు, మేలితరం వస్త్రాల ధరలు వచ్చే నెల నుంచి తగ్గిందుబడతవని కేంద్ర వాణిజ్యశాఖవారు ప్రకటించారు

మేలిరకపువస్త్రాలధర 5%, మేలితరం రకపు వస్త్రాలధర 9% తగ్గుతాయి. ఇట్లాగే మేలిరకపు నూలుధరలు 7%, మేలితరం నూలుధర 15% తగ్గుతుంది.

ముతక గుడ్డలు, మధ్యరకపు వస్త్రాలు వీటిధర ఏప్రిల్ లోగూడా పూర్వంలాగే వుంటుంది. అందులో మార్పు ఏమీవుండదు మేలో వీటిధరల్లో ఏమన్నా మార్పుచేయవలసి వస్తే, ఆ మార్పు అప్పటి ప్రతిధరలు ఆధారంగా చేయబడుతుంది. టారిఫ్ బోర్డువారి సిఫార్సుల ప్రకారం సంవత్సరంలో ప్రతి మూడునెలలకు, వస్త్రాల ధరలు ఈవిధంగా పరిష్కృతాలౌతూ వుంటాయి ఇప్పుడు ఈ మేలిరకపు వస్త్రాలధరలు పరిష్కరించడంగూడా టారిఫ్ బోర్డువారి ఈ సూత్రాన్ని అనుసరించి మార్చి నెలలో బొంబాయిలో ప్రకటిస్తున్న ప్రతిధరలు ఆధారంగానే జరిగింది.

పోతే ముతకగుడ్డల విషయంలో గాని, నూలువిషయంలో గాని ప్రతి నెలా జరిగేవి కొన్నివారాలు ఒక క్రమంలో లేనందువల్ల వాటి ధరలు ఏవిధంగా గాని పరిష్కరించడం సాధ్యంకాలేదు. ఈ వస్త్రాలు, ఈ నూలు ప్రత్యేకం దేశవాళీ ప్రతినూలు తయారుచేయబడతవి. ఈమధ్య దేశంలో ఏర్పడిన ఆర్థిక స్థితిగతులు కారణంగా అనేకచోట్ల ప్రతిమార్కెట్లు మూయబడినవి ఒకచోట ఎక్కడన్నా వ్యాపారం జరిగినా అది నామమాత్రంగా మాత్రమే జరుగుతున్నది. అందువల్ల ధరలకు ఒక నిలకడ అంటూ లేకపోయి, ఈరకం వస్త్రాలయు, నూలులయు ధరలు నిర్ణయించడం అసాధ్యం అయిపోయింది. ఇన్ని కారణాలను పురస్కరించుకొని, ప్రభుత్వంవారు ఈరకం వస్త్రాల ధరలుగాని, నూలు ధరలుగాని, ఏప్రిల్ అనంతరం నిశ్చయించడం మంచిదని తీర్మానించుకొన్నారు

మధ్యప్రదేశ్‌లో రోడ్లు

నాగపూరు, మార్చి 15: 'పొరుగు రాష్ట్రాలనుండి సంఘ విద్రోహులు రాష్ట్రంలోనికి ప్రవేశించకుండా చేసేందుకు సరిహద్దు జిల్లాలలో రోడ్లు నిర్మించడానికి వున్నరోడ్లను అభివృద్ధి చేయడానికిన్ని మధ్యప్రదేశ్ ప్రభుత్వము శంకుస్థాపనచేస్తున్నది" అని ముఖ్యమంత్రి పండితి రవిశంకర శుక్లాగారు నేడు ఎసెంబ్లీలో ప్రకటించారు. 'దౌర్జన్యం చేసేవారు, విధ్వంసం చేసేవారు సంఘ విద్రోహులు. ముదరాసు హైదరాబాదుల నుండి కమ్యూనిస్టులు గూడ రాష్ట్రంలోనికి ప్రవేశించే అవకాశం వున్నది. సరిహద్దు జిల్లాలు అరణ్య ప్రాంతాలవడంవల్ల మంచి రోడ్లు లేకపోతే దుండగీండ్రను పట్టి వేయడం కష్టము' అని ముఖ్యమంత్రి అన్నారు.

సభవారు ఒక కోటి 47 లక్షల రూపాయల సప్లిమెంటరీ గ్రాంట్లను ఆమోదించారు.

రాయలసీమ ప్రజల దుర్భర క్షామబాధ

తమిళనాడు సహాయం: కామరాజనాడార్ ప్రకటన

మద్రాసు, మార్చి 16: "క్షామంతో బాధపడుతూన్న రాయలసీమ ప్రజకు తమిళనాడు హృదయపూర్వకంగా తోడ్పడుతుంది. తంజావూరు మున్నగు జిల్లా జిల్లాలనుంచి ధాన్యాదికాలు విరివిగాఇచ్చి తోడ్పడాలని నేను కోరుతున్నాను: సహాయ కేంద్రాలు ఎక్కడ స్థాపించాలో, ఎక్కడ అత్యవసరంగా సహాయం చెయ్యడమో, నేనూ, సంజీవరెడ్డిగారూ చూసి వెంటనే కనీసం నాల్గుచోట్ల సహాయ కేంద్రాలను ఏర్పరచగలము. రాయలసీమకు వచ్చిన ఈ కష్టంలో తమిళనాడు అన్నివిధాలా ఆదుకుంటుంది" అని తమిళ కాంగ్రెసు అధ్యక్షులు కె. కామరాజ నాడారుగారు ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

చిత్తూరు జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ నలగామపల్లె చెంగల్రాయ నాయుడు ప్రభృతులను సంప్రదించి సంజీవరెడ్డిగారు కార్యక్రమం నిర్ణయిస్తున్నారనీ, కలకత్తా వెళ్లేలోపల చిత్తూరువెళ్లి ఏర్పాటు చేసుకురాగలమనీ నాడారుగారు చెప్పారు. ఆంధ్ర తమిళదేశాలేగాక ఇప్పుడు వచ్చిన ఆపదలో యావద్భారతము ఆదుకోగలదని ఆశిస్తున్నామనీ, రాయలసీమ ప్రజకు, భాష, దేశభేదాలు లేక అంతా శాయశక్తులా సహాయపడాలని కోరుతున్నామనీ అన్నారు.

పాకిస్థాన్ రక్షణకు 68 కోట్లధనవ్యయం

కొత్త బడ్జెట్‌లో కేటాయింపు: 8 కోట్లుమిగులు

కరాచి, మార్చి 15: 1952-53 సం॥కు పాకిస్థాను ఆదాయవ్యయ పట్టికను నేడు పాకిస్థాను ఖజానామంత్రి మహమ్మదాలీగారు ప్రతిపాదిస్తూ యిలా అన్నారు: పాకిస్థాను సరిహద్దులవద్ద భారతి ప్రభుత్వం విరివిగా సేనలను చేర్చి ఉంచడంమూలంగా పాకిస్థాను ప్రభుత్వం తన సైనికశాఖా వ్యయమును హెచ్చు చేయవలసి వచ్చింది.

తూర్పు పాకిస్థాను పశ్చిమ పాకిస్థాను సరిహద్దులవద్ద భారత ప్రభుత్వము తాలూకు సేనలలో నూటికి 90 వంతు చేర్చబడియున్నవి. పాకిస్థాను ఎప్పుడూ శాంతినే కోరుచున్నది. సౌమ్యంగా వ్యవహారాలను భారతి ప్రభుత్వంతో పరిష్కరించుకోవలెననే కోరుతున్నది. కాని భారతప్రభుత్వము అందుకు సమ్మతించుటలేదు. కాబట్టి పాకిస్థాను సరిహద్దులను జాగ్రత్తగా కాపాడుటకై పాకిస్థాను ప్రభుత్వం సర్వశక్తులను వినియోగించకతప్పదు.

పాకిస్థాను సేనలను వృద్ధి చేయుటలో చాలావరకు పని జరిగింది. సేనలకు కావలసిన ఆయుధ పరికరములు విశేషంగా సమకూర్చబడినవి. సైనికుల జీతములు అలవెన్సులు వర్తమాన సంవత్సరమందు రూ 68 లక్షల వరకు పెంపుచేయబడెను. సమర్థులైన యువకులను సైనికోద్యోగములకై ఆకర్షింపదగిన హెచ్చుజీతబత్తెములు ఏర్పాటు చేయబడెను. డక్కాలో సైనికశిక్షణ విద్యాలయం ఏర్పాటు చేయదలంచితిమి. కొన్నిరకాల మందుగుండు సామగ్రిని తయారుచేయుటకై ఒక ఫ్యాక్టరీ ఏర్పాటుచేయబడింది. పాకిస్థాను విమానదళం వృద్ధిచేయబడింది. వైమానికదళంలోనికి కావలసిన యువకులను తర్ఫీయతు చేయుటకొక శిక్షణాలయం ఏర్పాటుచేయ నిశ్చయింపబడినవి. పాకిస్థాను సరిహద్దులవద్ద విమానాశ్రయాలు పెంపుచేయబడినవి. నౌకాదళమునకు మంచి శిక్షణము యివ్వబడింది.

తూర్పు పాకిస్థానులో పున్నూరు నది సర్వే చేయబడింది. చాల్నా వద్ద ఒక ఓడరేవును వ్యాపారానికి ఏర్పాటు చేయుటకు వీలైంది. ఒక మెట్టరేవును నిర్మించుటకు పని ప్రారంభింపబడింది. 1954 లో అది పూర్తిఅయితే యుద్ధనౌకల మరమ్మత్తుకు అది ఉపయోగపడును.

బొంబాయి, మార్చి 14: వివిధ రాష్ట్రాలలోని జైళ్లశాఖలకు స్పీకరు జవరళ్లు ఇచ్చుట సమావేశమై, జైలు మాన్యుయల్ తయారు చేయడానికిగాను ఒక ఉపసంఘాన్ని నియమించారు.

బీహార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా శ్రీ కృష్ణసిన్హా ఎన్నిక

అనుగ్రహ నారాయణ్ సిన్హా ఉపనాయకుడు

పాట్నా, మార్చి 15: బీహారుశాసనసభ కాంగ్రెస్ పక్షమువారు ముఖ్యమంత్రి శ్రీ కృష్ణసిన్హాను పార్టీ నాయకుడు గాను, ఆర్థికశాఖామంత్రి డా॥ అనుగ్రహ నారాయణ్ సిన్హాను డిప్యూటీ నాయకుడుగాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ ఉభయులమధ్య విభేదాలు ఉదయించి ఉండెను. విభేదాలను తొలగించుటలో జాలని యెడల ఎన్నికకు నిలదవద్దని పండిత నెహ్రూ యీయిద్దరికి సలహాయిచ్చివుండెను. వీరు తమ విభేదాలను తొలగించుకొని ఎకగ్రీవమైన ఎన్నిక సాధ్యమయ్యేటట్లు చేశారు. నూతనంగా ఎన్నికఅయిన కాంగ్రెస్ సభ్యులు 241 రిలో 235 మంది హాజరయ్యారు. కొన్నిసీట్లు ఎన్నియీ 28-న జరుగుతవి.

డాక్టరు మేఘనాథ సాహాగారికి సమితి బహుమానం

ఢిల్లీ మార్చి 15: ప్రపంచంలో కెల్ల 'శాస్త్రవిజ్ఞాన ప్రచారమునకు అత్యధిక కృషి చేసిన వారికి 8 బహుమానములను ఏటేటా యిచ్చుచుండుటకు క్య రాజ్యసమితికి చెందిన విద్యా విజ్ఞాన సాంఘిక సంస్కృతి సంస్థ నిర్ణయించింది. ఆ మూడు బహుమానాలలో ఒకటి "కళింగ" బహుమానం అనే పేరుతో ఉంది. భారతి దేశంలోని బరిస్సారాష్ట్రంలోని బి. పట్నాయకు గారు యిందుకు కావలసిన ద్రవ్యమును విరాళంగా యిచ్చారు. ఏటేట 1,000 పౌనులు మొత్తము యీ "కళింగ"బహుమానంగా యివ్వబడును. సుమారు 2 వేల ఏండ్లు క్రిందట అశోక చక్రవర్తి అనేక యుద్ధాలు చేసి కళింగ సామ్రాజ్యాన్ని స్థాపించిన అనంతరం ఇక యుద్ధాలు చేయరాదని దీక్ష వహించి ప్రపంచశాంతికై కాలమును గడపెను.

1951 సం॥లో ముగ్గురికి సమితికి చెందిన విద్యావిజ్ఞాన సాంఘిక సంస్కృతి సంస్థ బహుమానాలు యిచ్చింది. వానిలో కళింగ బహుమానమైన 1,000 పౌనులు కలకత్తా విశ్వవిద్యాలయంలోని జిక్సు (భౌతిక శాస్త్ర) పండితులు డాక్టరు మేఘనాథ సాహా గారికి యివ్వబడినది.

ఆటంబాంబు వేయడానికి రాకెట్ విమానాలు అమెరికా ఆలోచన

హంట్స్‌విల్, మార్చి 15: పైలట్ లేకుండా కేడియోద్వారా నడిపించబడే రాకెట్ విమానాలను ఆటంబాంబులు వేయటంలో ఉపయోగించే విషయమై అమెరికా ఆలోచిస్తున్నదని రెడ్‌స్టోన్ పరిశోధనా కేంద్రపు అధికారి కర్నల్ టాఫ్‌టాయ్ నేడక్కడి విల్లడించారు. ఆయన ఇంతకుముందు ఈ విషయమై చెప్పటానికి నిరాకరించారు.

గత యుద్ధంలో జర్మనీ బ్రిటన్‌మీద ప్రయోగించిన రాకెట్ బాంబులు (వి-1, వి-2) నిర్మాణంలో ఆరితేరిన జర్మన్ శాస్త్రజ్ఞులు వందమందీ, కొంతమంది అమెరికన్ నిపుణులూ ఈ రెడ్‌స్టోన్ పరిశోధనాలయంలో ప్రస్తుతం ఉన్నారు.

భారతప్రభుత్వ నిర్ణయం

ముడిపత్తి ఎగుమతిపై విధించే పన్ను సగానికిసగం తగ్గింపు

న్యూఢిల్లీ, మార్చి 15: ముడిపత్తి, వేరుసెనగనూనె పీటిమీద ఎగుమతి పన్నును ప్రభుత్వంవారు రద్దుచేస్తారు. ముడిపత్తిమీద వేస్తున్న ఎగుమతిపన్నును 400 నుంచి 200 రూపాయలకు తగ్గించడానికిగూడా ప్రభుత్వం నిశ్చయించింది.

ఇవిగాక కర్దీగింజలు నిగర్ గింజలు పీటిమీద ఎగుమతి పన్నును గూడా ప్రభుత్వం రద్దు చేసింది. దేశంలో ప్రవర్తిల్లుతున్న పరిస్థితులను పురస్కరించుకొని ఈ వస్తువులకు విదేశాలలో వున్న గిరాకీని పురస్కరించుకొని, విదేశీ ద్రవ్యార్జనను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం ఈ పని చేసింది. అదీకాక ప్రపంచం అంతటాధరలు తగిపోతూ వుండటాన్ని చూచి ప్రభుత్వం దేశంలో స్థితిగతులను చక్కదిద్దడానికి, ఈ వస్తువులతో విదేశాలతో చేస్తున్న వ్యాపారం తగ్గకుండా వుండడానికి ప్రభుత్వంఈపనిని చేసినట్లు గూడా భావించబడుతున్నది. ఇక ఇప్పుడు ఈ పన్నులను రద్దు చేయడంవల్ల ఈ వరుకుల ఉత్పత్తి దేశంలో ఎక్కువ అవడమేగాక, ధరలు గూడా స్థిరస్థితిని బహిస్తాయని తెలిసినవారు అంటున్నారు.

ఇప్పుడు ఈ పన్నులను తగ్గించడంవల్ల ప్రభుత్వం ఆదాయం చాలావరకు తగ్గిపోతుంది. 1952-53 బడ్జెటులో నూనెలవల్ల ఆదాయం ఒక కోటి దాకా వుండవచ్చునని అంచనా వేయబడింది. వున్నిమీద ధరనుబట్టి వేస్తున్న పన్ను తొలగించడంవల్ల ప్రభుత్వం దాదాపు 50 లక్షల ఆదాయాన్ని కోల్పోతున్నది. ముడిపత్తి ఎగుమతులమీదపన్ను సగానికిసగంతగ్గించబడింది. అందువల్ల 1952-53 లో ఈ ఎగుమతుల వల్ల వస్తుందనుకున్న ఆదాయం గూడా తగ్గిపోతుంది.

ఇప్పుడు ఇక దేశంనుంచి ఎగుమతి చేస్తున్న వాటిల్లో జనపనార, ప్రత్తి తుక్కు, వస్త్రాలు, నూలు, మేంగనీస్ తేయాకు, మిరియాలు, మైకా, ఉక్కు అనుము, వేరుశెనగనూనె మినహాతక్కిన నూనెలు, వీటిమీద మాత్రం ఎగుమతి పన్నులు వున్నాయి.

భారతప్రభుత్వ పంచవర్ష వ్యవసాయాభివృద్ధి ప్రణాళిక

అమెరికన్ శాసనసభ ఉపసంఘాల ప్రశంస

వాషింగ్టన్, మార్చి 14: భారతప్రభుత్వ పంచవర్ష వ్యవసాయాభివృద్ధి కార్యక్రమము సాహసవంతమైనది. ఈప్రణాళికను జయప్రదంగా కొనసాగించినట్లయితే అది ఏ దేశమూ, ఎన్నడూ ఇంత స్వల్పకాలంలో కొనసాగించనంతటి మహత్తరమైన వ్యవసాయాభివృద్ధి కార్యక్రమంగా వుంటుంది." అని అమెరికన్ కాంగ్రెస్ ఉపసంఘాలు విదేశాలకు అమెరికా చేయదగిన సహాయం విషయమై నివేదిక పంపుతూ చెప్పుతున్నవి.

నెహేటు, ప్రజాప్రతినిధిసభల నైజీశిక వ్యవహారాల ఉపసంఘాలు తమ నివేదికలో ఇలా చెప్పుకున్నవి: ఈ ప్రణాళికను కొనసాగించడానికి అయ్యే ఖర్చు రూపాయల రూపంలో వుంటుంది. ఈ ఖర్చులో విశేష భాగమును భారత ప్రభుత్వం భరిస్తుంది. కాని ఈ పథకాన్ని కొనసాగించాలంటే 1,15,000 టన్నుల ఎరువులను దిగుమతి చేసుకోవలసి వస్తుంది; నీటి వనరులను యేర్పరచడానికి 2,000 గొట్టపు బావులను దించాల్సి వుంటుంది; వ్యవసాయానికి కావలసిన పనిముట్లను తయారు చేయడానికి 2,00,000 లక్షల టన్నుల ఉక్కు కావాలని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా, ఆహారోత్పత్తిని హెచ్చించడమే అమెరికన్ సహాయోద్దేశ్యమై వుంటుంది. భారత దేశంలో ఇంకా 270 లక్షల ఎకరాలకు నీటి సదుపాయాలు కలిగించే ఇంజనీరింగు సర్వీసులకు, ఇరిగేషన్ ప్రాజెక్టులకు అమెరికన్ సహాయము ఉపయోగపడుతుంది." వచ్చే సంవత్సరం అమెరికా విదేశాలకు ద్రవ్యసహాయంచేసే కార్యక్రమంలో ఆగ్నేయ దేశాలయిన ఇండియా, పాకిస్థాన్, ఆఫ్‌గనిస్థాన్, సింహళము, నేపాలులకు 16 కోట్ల డాలర్లు ప్రత్యేకింపబడినాయి.

గ్రాహం-నెహ్రూ సంభాషణలు

ఢిల్లీ, మార్చి 15: కాశ్మీరు వివాదంలో సమితితాలూకు మధ్యవర్తియైన డా॥ ఫ్రాంకు గ్రాహంగారు నేడు భారతప్రధాని నెహ్రూగారిని విదేశాంగమంత్రి కార్యదర్శియైన గిరిజాశంకర్ బాజపాయిగారిని కలిసికొని మాట్లాడిరి. నిన్న కరాచీనుంచి గ్రాహంగారు ఢిల్లీకి వచ్చారు. తిరిగి కరాచీకివెళ్లి అక్కడ సంప్రతింపులు సాగిస్తారు. యీ సెలాఖరులో వారి ప్రస్తుతిపు సంప్రదింపులు ముగియవలవు.

విద్యార్థుల ఉరేగింపు కేకలు

ఢిల్లీ, మార్చి 15: "కాశ్మీరుతో జోక్యంవద్దు" అనే ప్రచారం నేడు ఢిల్లీలోని శాంతికమిటీ చేసింది. మాజీ కాంగ్రెసు అధ్యక్షుడైన డా॥ సయ్యద్దీను కిచ్‌లూగారి అధ్యక్షతిను ఒక బహిరంగసభ జరుపబడెను. ఈ సభ జరుగుటకు పూర్వము విద్యార్థులు వైకిళ్లతో పెద్ద ఊరేగింపు సాగించారు "గ్రాహం! వెళ్లిపో!" అని కేకలు వేశారు. కాశ్మీరు సమస్యను ఇండియా పాకిస్థాను ప్రభుత్వాలు సౌమ్యంగా సామరస్యంగా పరిష్కరించుకోవలెననియు, వివిధ వ్యవహార తంగములలో ఉభయ ప్రభుత్వాలు స్నేహభావములను వృద్ధిచేసి కోవలెననియు విజ్ఞప్తిస్తూ ఒక తీర్మానం బహిరంగసభలో చేయబడెను. కాశ్మీరు వ్యవహారాన్ని కాశ్మీరు ప్రజలే పరిష్కరించుకొనుటకు సర్వాధికారం కలిగియున్నారు. కనుక యితర రాజ్యాల జోక్యం కాశ్మీరు విషయంలో లేకుండా చేయుటకు ఇండియా పాకిస్థానులు తోడ్పడవలెనని ఆ తీర్మానంలో చెప్పబడెను. ఉభయ రాజ్యాలలో పేర్కొన్న సంస్థలతో యీ శాంతికమిటీ సమాలోచనలు జరుపవలెనని తీర్మానంలో కలదు. ఈ సభలో డా॥ కె. పి. ఘూగారి ప్రధాన ఉపన్యాసకులు.

చచ్చినవారిని తిరిగి బ్రతికించే రష్యన్ శాస్త్రజ్ఞుడు

స్టాలిన్ బహుమతి

మాస్కో, మార్చి 14: వైద్యశాస్త్ర సిద్ధాంతాలనుబట్టి చనిపోయినట్లు నిర్ణయించబడ్డ అనేకమంది వ్యక్తులను తిరిగి బతికించినందుకు ప్రొఫెసర్ వ్లాడిమీర్ నెగోవ్‌స్కీ అనే రష్యన్ శాస్త్రజ్ఞుడికి విన్న స్టాలిన్ బహుమానం ఇవ్వబడ్డదని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రావ్దా నేడు వెల్లడించింది. అయితే ప్రాణంపోయిన వెంటనే నిమిషాల్లోనే ఈయన దీనిని సాధించగలడు. అటువంటి వ్యక్తుల రక్తనాళాల్లోకి రక్తాన్ని ఎక్కించి తిరిగి చైతన్యం కలిగించే పద్ధతిని ఈయన కనిపెట్టినట్లు సోవియట్ సైన్సెస్ ఎకాడమీ అధ్యక్షుడు ప్రొఫెసర్ అలెగ్జాండర్ నెస్మెయనోవ్ నివరించాడు

సోవియట్ మంత్రి మండలి ఈ ఏడాదిలో మొత్తం 93 స్టాలిన్ బహుమానాలను విజ్ఞానం, సాహిత్యం, లలిత కళల్లో నిపుణులకు బహూకరించింది. ఒక్కొక్క బహుమానం విలువ లక్ష రూబుల్‌లు. (119 వేల రూపాయలు రూబుల్ అంటే సుమారు 1.3-0).

ఈ 93 బహుమానాలు మొత్తం 190 మందికి కలిపి ఇవ్వబడ్డవి. వీటిలో జెట్ విమాన నిపుణులు ముగ్గురు ఉన్నారు. కృత్రిమ రబ్బరు తయారుచేసినందుకూ. రక్తాన్ని నిలవజేయటంలో కొత్తపద్ధతి కనిపెట్టినందుకూ కూడా శాస్త్రజ్ఞులకు స్టాలిన్ బహుమతులు ఇవ్వబడ్డవి.

కొరియా రాయబారాలు

టోకియో, మార్చి 15: ఐక్యరాజ్యసమితి ప్రతినిధులూ కమ్యూనిస్టు ప్రతినిధులూ ఈ వేళ మళ్లీ సమావేశమై, యుద్ధవిరమణ పర్యవేక్షణకు చేయవలసిన ఏర్పాట్లగురించి సంప్రతింపులు జరిపారు. వివాదాస్పదమైన అయిదు అంశాలలో సమాధానం కుదుర్చుకోవడానికి ప్రయత్నం జరుగుతున్నది.

చైనా జాతీయసైన్యాలు

కౌలింపాంగ్, మార్చి 15: చైనా జాతీయ సైన్యాలు ఇండియా టిబెట్ సరిహద్దువున్న పొరిపాంగ్ అనే ఒక టిబెటన్ పట్టణంలోకి నిన్న టిరోజున ప్రవేశించినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది. ఈ పట్టణం కౌలింపాంగుకు 90 మైళ్ల దూరంలో వుంది.

డా॥ రాధాకృష్ణన్

మాస్కో, మార్చి 14: భారత రాయబారి డా॥ రాధాకృష్ణన్ నేడు తిరిగి మాస్కోకు వచ్చారు. ఈయన ఇటీవల 5 నెలల సెలవుమీద ఇండియా ఇంగ్లండులకు వెళ్లి వచ్చారు.

హైదరాబాద్ శాసనసభ

నియమ నిబంధనావళి

సభ్యులు ప్రసంగించడానికి వీలైన భాషల వైనం

హైదరాబాదు, మార్చి 16: హైదరాబాదు శాసనసభకు తాత్కాలికంగా కొన్ని నియమాలను ఇవాళ ప్రకటించారు. దరిమిలాను వీటిని శాసనసభ ఆమోదించి ధ్రువపరుపవలసియున్నది. వీటి మేరకు ఏ సభ్యుడు గాని మాట్లాడేటప్పుడు అధ్యక్షుని ప్రవర్తనను భారతి ప్రభుత్వి ప్రవర్తనకు వ్యతిరేకంగానూ, రాజప్రముఖ్, లేదా గవర్నరు ప్రవర్తనను రాష్ట్రప్రభుత్వి ప్రవర్తనకు వ్యతిరేకంగానూ పరిశీలించి మాట్లాడరాదు. దేశంలో మరి భాగంలో వైనాపరే న్యాయస్థాన విచారణలో అంశాలను సభ్యులు తెడవరాదు. నలుగురికి మించకుండా కొందరు సభ్యులు జాబితాను తయారు చేయుటకు ఈ నియమావళిలో అవకాశం కల్పించబడింది. స్పీకరు, డిప్యూటీ స్పీకర్లు హాజరులో లేనప్పుడు వీరిలోనుంచి ఎవరైనా ఆస్థాన మధిష్ఠించి కార్యక్రమం కొనసాగించవచ్చు. స్పీకరును తొలగించమని కోరేవారు కనీసం 14 రోజుల వ్యవధితో నైనా నోటిసివ్వాలి. అటు పిమ్మట నైనా దాని చర్చకు అనుమతుంయాథి మందికి తక్కువకాని సభ్యులు అనుమతి స్తేనేగాని దానిని ప్రవేశపెట్ట నీయరాదు.

ప్రభుత్వ వ్యవహారాల చర్చలు కొనసాగించే ప్రతి 14 దినాలకూ రెండు దినాలకు తగ్గకుండా ప్రైవేటు వ్యవహారాల చర్చలకు కేటాయింపబడుతాయి.

సంస్థాన ప్రభుత్వి అధికార భాషగాని భాషలుగాని చట్టబద్ధంగా నిర్ణయింపబడే వరకూ సభా కార్యకలాపాలన్నీ అధికార భాషలో, లేదా భాషలలోగాని, హిందీలో, లేదా ఇంగ్లీషులోగాని నడుపవచ్చు. ఏ సభ్యుడైనా పరే ఆమోదింపబడినభాషలలో తనకు తెలిసిన ఏ భాషద్వారానైనా సభలో ప్రసంగించవచ్చు. సంస్థానం పాలిసి ఆమోదింపబడినభాషలు 5:-హిందీ, ఉర్దూ, మరాఠీ, తెలుగు, కన్నడం.

స్పీకరు పరిపాటు చేసుకోకపూర్వం ఏ ప్రతిపాదననూ ముందుగా ప్రకటించరాదు. రాష్ట్ర ప్రభుత్వానికీ, కేంద్ర ప్రభుత్వానికీ మధ్య తగాదాలో ఉన్న విషయాలను వేటినిగురించి సభలో ప్రశ్నలు వేయరాదు.

మంత్రి మండలిలోగాని, లేదా విశిష్ట ఒక మంత్రిమీదగాని విశ్వాసరాహిత్యాన్నయినా, ఏదో ఒక విషయాన్ని గురించి మంత్రిమండలి విధానం మీదగాని, లేదా విశిష్ట ఒక మంత్రి విధానంమీదగాని అసమ్మతినైనా వెల్లడిస్తూ తీర్మానం తేగోరేవారు వ్రాతి మూలంగా ముందు నోటీసివ్వాలి. ఏ తీర్మాన ప్రతిపాదనకైనా సభ్యులు కచ్చితంగా 15 రోజుల నోటీసు ఇవ్వాలి. ఇంతవరకు శాసనసభ కార్యాలయానికి ఎట్టి నోటీసూ రాలేదు.

కలకత్తా, మార్చి 14: తేయాకుమీద గూడా ఎగుమతి సుంకంతో లగడాన్ని తాను అపేక్షిస్తున్నట్లు భారతీయ తేయాకు అసోసియేషన్ అధ్యక్షులు ఎ. హెచ్. గాలో నేడు అన్నారు.

ఉత్తరాఫ్రికాలో కాళ్లువచ్చిన కొండ

ఆల్జీర్సు, మార్చి 15: ఉన్నతమైన ఉత్తర ఆఫ్రికా పర్వత సంక్షుభలోని ఒకకొండ. మౌంట్ డాగేజిజేసి యిటీవల సంచరించ ఆరంభించింది. భూగర్భమునందలి ఒక నది పొంగి పొరలడమే ఈ వైపరీత్యానికి కారణమని అధికారులు అంటున్నారు. చాలా యిళ్లు పనులుచూపాయి ఆజాజేమిచేల్లు మధ్యవున్న రోడ్డు తెగిపోయింది. అనేక ఆలివ్‌వృక్షాల స్థానం మారిపోయింది.

మావ్ సేటుంగ్ ఆరోగ్యం?

అనుచరుల ఆందోళన

పాన్‌ముంజాన్, మార్చి 15: కమ్యూనిస్టు చైనా ప్రభుత్వాధ్యక్షుడు మావ్ సేటుంగ్ ఆరోగ్యం బాగాలేదనీ, ఆయన దేహస్థితి ఆయన అనుచరులకు చాలా ఆందోళన కలిగిస్తున్నదనీ, ఒక కమ్యూనిస్టు వర్గంవల్ల నేడు తెలియవచ్చింది.

అఖిల భారత సోషలిస్టు పార్టీ సమావేశం

నాగపూర్, మార్చి 15: అఖిల భారత సోషలిస్టు పార్టీ సమావేశం నాగపూర్‌లో ఏప్రిల్ 20 వ తేదీనుంచీ 5 రోజులు జరుగుతవి. వెయ్యిమంది ప్రతినిధులు వస్తారని భావించబడుతున్నది.

సమావేశంలో సారస్వతం, నిర్మాణ కార్యక్రమం, రాష్ట్ర వ్యవహారాలు అనే అంశాలనుచర్చించటానికి మూడు ప్రత్యేకవర్గాలుగా పనిచేస్తవి.

పార్టీ కార్యవర్గం 18, 19 తేదీలలో సమావేశమౌతుంది.

మధ్యప్రదేశ్ మంత్రుల జీతాలు

నాగపూర్, మార్చి 14: మధ్యప్రదేశ్ మంత్రులు ఇప్పుడు నెలకు వెయ్యి రూపాయల జీతం తీసుకుంటున్నారు. ఇకముందుకూడా ఇంతే ఉంటుంది. డిప్యూటీమంత్రులకు నెలకు 750 జీతం 200 ఎలవెన్సులను నిర్ణయిస్తూ త్వరలోనే ఒక బిల్లు ప్రతిపాదన కాబోతున్నది.

ఈ మంత్రివర్గంలో 9 మంది మంత్రులు, 6 గురు డిప్యూటీమంత్రులు ఉన్నారు.

లండన్, మార్చి 15; బోర్డు ఆఫ్ ట్రేడ్ మాజీ అధ్యక్షుడు సర్ రోల్స్ చ్రాకాస్ నేడు ఆట్లాంటిక్ మండలాన్ని విస్తృతంచేసి, కామన్‌వెల్తు రాజ్యాలకు, ఇతర స్వతంత్ర ప్రజాస్వామ్యాలకుగూడా పరివ్యాప్తిని చెందింపవలసిందని సూచించారు.

: గమనింపు :

సుప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులగు శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారు 16-3-52 వ తేదీ మొదలు 22-3-52 వ తేదీవరకును మద్రాసులో రాయపేట యందలి నెం. 10, గణపతి మొదలి వీధిలోని స్వంతి వైద్యశాల ఆఫీసులో ఉండెదరు. పిదప బెంగుళూరులో ఉండెదరు. కావలసినవారు వారియొక్క వైద్య సలహాను పొందవచ్చును.

రాజమండ్రి. 10-3-52. } ఇట్లు, శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు.

మధురమైన పాటలతో, మనోహరమైన నాట్యములతో రసవత్తరమైన చిత్రము:
హిందుస్తాన్ చిత్రావారి
'సాప్నా' (హిందీ)
నటీనటులు:
కిశోర్‌సాహు ★ బినారీ ★ రాణీచందా
హీరాలాల్ & శకుంతల
కథకుడు & నిర్మాత: కిశోర్ సాహు ★ దర్శకుడు: కిదార్‌శర్మ
14-3-'52 శుక్రవారం నుంచి
ప్రభాత్ — బెంగుళూరు
ప్రభా — మైసూరు
21-3-'52 నుంచి
దీపక్‌మహల్ — హైదరాబాదు
22-3-'52 నుండి ప్రభాత్ — మద్రాసు.

ముఖ్య పంపిణీదారు: వెరైటీ హాల్— కొయంబత్తూరు
డిస్ట్రిబ్యూటర్సు: శ్రీ యు. వి. కృష్ణప్పా, బెంగుళూరు 2.
టెలిగ్రాం: 'FAMOUSFILM' టెలిఫోన్: 2063.

సెకండరీ విద్యావిధాన సంస్కరణకు నిర్ణయం

ప్రత్యేక పరిశీలక సంఘం ఏర్పడుతుందని కేంద్రవిద్యామంత్రి మౌలానా ఆజాద్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 15: హైస్కూలు విద్యార్థులు పూర్తిగా వాఙ్మయ, సారస్వత విద్యలలోనే నిమగ్నులై పోకుండా, అధిక సంఖ్యాకులను వృత్తి విద్యా వ్యాపకంలోకి మరల్చే విషయమై పరిశీలించే నిమిత్తం సెకండరీ ఎడ్యుకేషన్ కమిషన్ అనే సంఘాన్ని ఏర్పాటు చేయటానికి భారత ప్రభుత్వం నిశ్చయించింది. ఈ సంఘం ఆరు నెలల్లో పని ప్రారంభిస్తుంది. ఇందులో విదేశీయ విద్యా నిపుణులు కొందరు ఉంటారు.

భారతి విద్యా మంత్రి మౌలానా ఆజాద్ కేంద్ర విద్యా సలహాసంస్థ 19 వార్షిక సమావేశంలో నేడు మాట్లాడుతూ ఈ అంశాలను వెల్లడించారు.

దేశంలో వివిధ సంపదలనూ జాతీయాభ్యుదయంకోసం వినియోగించటానికి ప్లానింగ్ కమిషన్ ఏర్పడినట్లే, దేశంలో ఉన్న భవిష్యత్పౌరులను ధైర్య సాహసాలు, ఉన్నతాదర్శాలు కలిగినవారుగా సమర్థులుగా తీయారు చేయటంకోసం విద్యా విధానాన్ని జాతీయావసరాలకు తగినట్లుగా ఏర్పాటు చేయటం అవసరమని ఆయన హెచ్చరించారు.

తన ప్రసంగంలో ఆయన ఈ కింది అంశాలను వివరించారు: "మన సెకండరీ విద్యా విధానం కేవలం వాఙ్మయ సారస్వత పూరితంగా ఉన్నది. గడచిన రెండు సం॥లలోనూ ఈ పద్ధతిని వృత్తి విద్యలలోకి మళ్ళించటంకోసం వ్యవసాయం, వృత్తి విద్యల పాఠశాలల్ని నెలకొల్పి, ఈ మార్పును ప్రారంభించినవి. విద్యార్థుల్లో ఎక్కువ మందిని వాఙ్మయ, సారస్వతాలనుంచి వివిధ వృత్తుల వైపుకు మళ్ళించాలని కేంద్రం కూడా గట్టిగా ఆలోచిస్తున్నది దేశమంతటాకూడా, సెకండరీ విధానాన్ని ఈ దృష్టితో సవరించే విషయమై పరిశీలించటానికి ఒక కమిషన్ ఏర్పడాలని మీరు చేసిన సూచనను ప్రభుత్వం ఆమోదించింది. ఆ కమిషన్ అయిదారు నెలల్లో పని ప్రారంభిస్తుంది.

సెకండరీ విద్యలో ఉన్న సమస్యే యూనివర్సిటీ విద్యలోకూడా ఉన్నది మొన్న మొన్నటివరకూ మన విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు కొవలసిన శాస్త్రాలను బోధించే పద్ధతి పోయాం కూడాలేదు. జెనరేటివ్ ప్రభుత్వి కాలంలో ఆ ప్రభుత్వానికి కావలసిన ఉద్యోగులను తయారుచేయటమే, అప్పటి యూనివర్సిటీ విద్యావిధానపు ఆశయంగా ఉండేది. ఇప్పుడు దేశపరిపాలన, రక్షణ, వాణిజ్యం, పరిశ్రమలు మొదలైన రంగాలకు శిక్షితులను తయారుచేయవలసిన అవసరం రావటం వల్ల విశ్వవిద్యాలయాల అవసరాలు పెరిగింది దీనికోసం యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కమిషన్ చేసిన సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించింది.

ఈ సిఫార్సుల్లో ఢిల్లీ, బెనారెస్, అలీఘర్ విశ్వభారతి విశ్వవిద్యాలయాలకు సంబంధించిన అంశాలు అమలు జరిగినవి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వచ్చేఏడునుంచీ పని ప్రారంభించబోతున్నది.

సాంకేతిక విద్యలో సమితి విద్యా వైజ్ఞానిక సంస్థ, కొలంబో పథకం చేసిన సహాయం చాలా ఉపయోగించింది.

అంధులకు అఖిలభారత లిపి

పది సం॥ల పరిశోధనల ఫలితంగా భారత దేశంలోని వివిధ ప్రాంతాలలోని గుడ్డివారికి ఉపయోగపడేటట్లుగా 'భారతీ బ్రెయిల్' (ఉబ్బెత్తు అక్షరాలలిపి) లిపి తయారు చేయబడ్డది. డెహ్రాడూన్‌లో గుడ్డివారి శిక్షణకు జాతీయ కేంద్రం ఒకటి నెలకొల్పబడ్డది. పరిశోధనలకు కంటితో చూపించటం ద్వారా విద్యను బోధించటానికి కృషిజరుగుతున్నది. సినిమా వాన్‌లు దీనికి ఉపయోగించబడుతున్నవి. మూడు లేక 5 సం. లలో నిరక్షరాస్యతను నిర్మూలించ దలిచాము. అందుకోసం గ్రామాల్లో పని చేసే వారిని తయారు చేయటానికి ఢిల్లీలో జనతా కాలేజి ఏర్పాటు చేయబడ్డది.

అయిదు సం. లకింద మీ సంఘంలో మాట్లాడుతూ విద్యా ప్రచారానికి ఒక కార్యక్రమాన్ని సూచించి ఉన్నాను. అందులో అంశాలివి (1) బడికివెళ్ళే వయసుగల పిల్లలందరికీ నిర్బంధంగా లేదా విద్యను చేర్చటం (2) వయోజనుల్లో చదువురానివారికి వారికి సామూహిక పద్ధతిలో చదువు చెప్పటం (3) సెకండరీ, ఉన్నత విద్యా విధానాలను అభివృద్ధి చేయటం (4) జాతి అవసరాలకు తగిన సాంకేతిక విద్యకు ఏర్పాటు చేయటం (5) కళలు మొదలైన వాటిని ప్రోత్సహించి, సమాజపు సాంస్కృతిక జీవితాన్ని పెంపొందించటం.

వాటికోసం ప్రభుత్వం కృషిచేస్తూనే ఉన్నది. ప్రాథమిక విద్యా వ్యాప్తికి ప్రభుత్వం 16 సం॥ల పథకాన్ని అనుసరిస్తున్నది."

అహింసద్వారా ప్రపంచ శాంతి సౌఖ్యాలు

రాజేన్‌బాబు ఉద్బోధ

రూజువెల్టు సతికి గౌరవపట్ట సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 15: "జాతిజనకుడయిన గాంధిమహాత్ముడు ఆచరణలో పెట్టిన అహింసాధర్మమును అవలంబించడంవల్ల సప్రపంచము నెదుర్కొంటూవున్న క్లిష్టసమస్యలు పరిష్కారమై, ప్రపంచము శాంతి సౌఖ్యములతోను, స్వేచ్ఛతోను ఆలరారుతూ వుండగలదు" అని అధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాద్ గారు రూజువెల్టు సతికి గౌరవ సారస్వతశాస్త్రవిత్పట్టాన్ని ప్రసాదించడానికి జరిగిన ప్రత్యేక ఢిల్లీ విశ్వవిద్యాలయ పట్టప్రదాన సభలో ఉపన్యసిస్తూ ప్రవచించారు.

ఈ పట్టప్రదాన మహోత్సవంలో విదేశ రాయబారులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, కేంద్ర ప్రభుత్వ మంత్రులు, వివిధ రాష్ట్రాల గవర్నరులు, భారత ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తమ ఉపన్యాసంలో డా॥ రాజేంద్రప్రసాద్ ఇలా అన్నారు: అహింసా వలంబకులు ఇతరులను బలవంతంగా తమ మతమునకు త్రిప్పకొనప్రయత్నించరాదు. ఇతరులు తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా అంగీకరించేట్లుచేసే సుహృద్భావంవారికివుండాలి. మానవులు ప్రకృతిని జయించారు. కాని తమ్ముతాము జయించ జాలకపోతున్నారు. మానవుడు మానవుని జయించడం ఈనాడు అత్యవసరము. బలవంతంగా మానవుడు మానవుని జయించప్రయత్నించడం నిరుపయోగము. ఒక వ్యక్తిగాని, ఒక జాతిగాని తన అభిప్రాయాన్ని బలవంతంగా యితరులపై రుద్దటానికి ప్రయత్నిస్తే అహింసకు స్వస్తి చెప్పినట్లవుతుంది. గాంధి మహాత్ముడు అహింస విషయమై ఈ దేశంలో చేసిన ప్రయోగాలనే యితర దేశాలు కూడా చేసి, మహాత్ముడు సాధించిన ఫలితాలను, అందరికీ సంతృప్తికలిగించే ఫలితాలను పొందాలని మేము వాంఛిస్తున్నాము."

ఎలినార రూజువెల్టు సతి స్వేచ్ఛా ప్రియత్వమును, ధర్మ ప్రియత్వమును, న్యాయ ప్రియత్వమును అధ్యక్షుడు కొనియాడుతూ ఇలా ఇన్నారు: ఈ నాటి ప్రజాస్వామ్యముల కన్నిటికి తలమానికమైన దేశానికి, బహుకాలం క్రిందట యేర్పడిన రిపబ్లిక్‌కు ఈ సాధ్వి ప్రతినిధి. భారత దేశము బహు ప్రాచీనమైనదేశము. మొన్న మొన్నే రిపబ్లికు అయింది. ఇట్టి దేశాల ప్రతినిధుల సమావేశంవల్ల బలానికి ధర్మానికి, శక్తికి కలిసిపడుతూ మధ్య సమన్వయ భావాన్ని ప్రపంచం సాధించ గలుగుతుందని విశ్వసిస్తున్నాను. ఈమె రాకవల్ల అమెరికా భారత దేశాలమధ్య సఖ్యము, సుహృద్భావము దృఢపడితపని, ఉభయ దేశాల అనుమానాలు తొలగుతవని ఆశిస్తున్నాను. భారతదేశ దృక్పథాన్ని ఈమె ప్రపంచానికి తెలుప గలుగుతుందని ఆశిస్తున్నాను.

గవర్నర్లసభ ముగింపు

ఢిల్లీ, మార్చి 15: ఢిల్లీలో రాష్ట్రపతి భవనమందు భారత ప్రభుత్వాధ్యక్షులైన డా॥ రాజేంద్రప్రసాదుగారి అధ్యక్షతను సభ నిన్న సేరు జరిగింది. నేటితో సభ సమాప్తమైనది.

ప్రధానమంత్రి నెహ్రూ రైల్వేమంత్రి గోపాలస్వామి అయ్యంగారు హోంశాఖామంత్రి కె. యన్. కట్జూగారు, కొండాకేశ్యవహారశాఖామంత్రి అజిత్ ప్రసాదు జైయిన గారు సభకువచ్చారు. అంతర్జాతీయ పరిస్థితులను పరిశీలిస్తూ ప్రధానమంత్రి ఉపన్యసించారు. ఇండియా పాకిస్తాను వ్యవహార సంబంధములను ముఖ్యంగా వివరించారు. కాశ్మీరు వ్యవహార పరిస్థితిని కొందరికేసుల అస్తులను గూర్చి వాట్లాడిరి.

కట్జూగారు దేశంలోని శాంతిభద్రతలను గూర్చి మాట్లాడిరి. అజిత్ ప్రసాదు జైయిన గారు కొందరికేసుల పునరావాస విషయమును చర్చించారు.

బొంబాయి గవర్నరు, మధ్యప్రదేశ గవర్నరు, రాజస్థాను రాజప్రముఖులు చెపు ఢిల్లీనుంచి వెళ్లి పోతున్నారు. పంజాబు గవర్నరు అస్సాం గవర్నరు ఎల్లుండి వెళ్తారు.

ఇవాటి సభకు వచ్చిన గవర్నర్లను రాజప్రముఖులను గౌరవించుటకై డా॥ రాజేంద్ర ప్రసాదుగారు అల్పాహార విందు సమావేశం జరిపిరి. ఈ సమావేశానికి రూజువెల్టుసతి, డా॥ ఫ్రాంకు గ్రాహం, కేంద్ర మంత్రులు, విదేశ రాయబారులు హాజరైనారు. 'ప్రోగ్రెస్ ఇండియా' సంస్థానాల రాజప్రముఖులు ప్రత్యేకంగా చెపు సంస్థానాల వ్యవహార శాఖామంత్రి అధ్యక్షతను ఢిల్లీలో సమావేశమవుతారు.

'ఉత్పత్తి పెరుగుదలకు పన్నులభారం తగ్గాలి'

ప్రభుత్వానికి దక్షిణభారత వాణిజ్యసంఘాధ్యక్షుని విజ్ఞప్తి

మదరాసు, మార్చి 16: దేశంలో ఉత్పత్తిని ప్రోత్సహించటానికి వర్తక సంఘంవారికి పన్నుభారం తగ్గించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం సహాయపడడం అవసరమని దక్షిణ ఇండియా వాణిజ్య సంఘాధ్యక్షుడు శ్రీ యం. ఏ. చిదంబరం చెట్టియార్ నిన్న సాయంత్రం తృతీయ త్రై మాసిక సమావేశానికి అధ్యక్షతవహించి విజ్ఞప్తి చేశారు.

శ్రీ చిదంబరం చెట్టియార్ జనరల్ ఎన్నికల ఫలితాలను సింహావలోకనం చేసి, శాసన సభలో అన్ని పార్టీల కంటే ఎక్కువ సంఖ్యాబలంగల కాంగ్రెస్ పార్టియే అవసరమైతే తమ లక్ష్యాలేగల పార్టీలతోగాని వ్యక్తులతోగాని కలిసియైన ప్రభుత్వం ఏర్పరచడం మంచిదన్నారు.

వస్తువుల ధరలు హటాత్తుగా దిగజారిపోయి ఏర్పడియున్న వ్యాపార మాంద్యమువల్ల పారిశ్రామికులకు వర్తకులకు దెబ్బతగులకుండే విధమువధరలు యింకా పడిపోకుండునట్లు చేయటకు ప్రభుత్వం అవసరమైన చర్యలను వెంటనే తీసుకోవాలని, యిందుకు రిజర్వు బ్యాంకి అవసరమైన పరపతి నివ్వాలని విన్నవించారు. పరిశ్రమలు వాణిజ్యానికి దెబ్బతగిలితే దేశాభ్యుదయమును ఆశించి ప్రభుత్వం పారిశ్రామిక పంచవర్ష ప్రణాళికకూడా సరిగా అమలు పరచటానికి అవకాశముండదని శ్రీ చిదంబరం చెట్టియార్ గారు చెప్పారు. ప్రభుత్వము పారిశ్రామికులకు వర్తకులకు సహాయకారియైన పరిశ్రమల అభివృద్ధి విధానము ఎగుమతి దిగుమతుల విధానము చేపట్టాలని కోరారు. ఇండియా ప్రభుత్వం విదేశాలనుండి ఎక్కువ ధరలకైనా కొనవలసినంత బియ్యమును దిగుమతి చేయవలెనని విన్నవిస్తూ రాయలసీమ క్షామబాధితులకు సహాయపడుటకు వర్తక సంఘము ఉదారముగా విరాళాలిచ్చి తోడ్పడాలనియు కోరారు.

మదరాసు స్టాక్ ఎక్స్ఛేంజి సంఘాధ్యక్షుడు శ్రీ బి. యస్. కృష్ణస్వామిగారు ప్రస్తుత వ్యాపార మాంద్యం కారణాలనుగూర్చి యీ విధంగా ప్రసంగించారు. వస్తువుల ధరలు ఏకకాలంలో విశేషంగా పడిపోవడం యిపుడు మనం గాంచితిమి. దీనివల్ల పలు వ్యాపారస్థులకు విశేషంగా నష్టం కలుగవచ్చు. ధరలు యీ విధంగా దాదాపు సగానికి తగ్గిపోవడం యిది వరకు ఎప్పుడు సంభవించి యుండలేదు. తిన్నతిన్నగా ధరలు తగ్గియుండుటయితే ధరలు సహజముగా ఒక స్థిర ప్రమాణానికి వచ్చి యుండెడిది. అయితే ఇపుడలా జరుగలేదు. ధరలు అతి తొందరగా దిగజారి పోయాయి. కొరియా యుద్ధము అమెరికా దేశములోను యూరపుదేశాలలోను సాగిన ఆయుధ పునర్నిర్మాణ కార్యక్రమము 1951 ప్రారంభంలో ధరలను అమితంగా ఎగవేశాయి. అయితే ఆ దేశాలు ఆయుధ నిర్మాణ కార్యక్రమాన్ని కొంతమందపరచినందున 1951 సంవత్సరాంతమున ధరలు తగ్గిపోవడం ప్రారంభిమైంది. వర్తక సంఘము యిలా మార్పుకు అనుగుణంగా మారుతూవుండగా ఇండియా ప్రభుత్వము వ్యాపార పరిస్థితుల అవసరాలను దృష్టిలో నుంచుకొని అవసరమైన సమయంలో ఎగుమతులకోటా నివ్వకపోవడం తరువాతిరిజర్వు బ్యాంకు వ్యాపారస్థులకు పరపతినివ్వకపోవడం జరుగుటచేత యీ విధంగా అన్ని మార్కెట్లలో అస్థిరత్వము, మాంద్యముయేర్పడి ధరలు పడిపోయాయని చెప్పారు.

శ్రీ డి. పి. పార్థసారథిగారు దక్షిణ దేశంలో బ్యాంకులేవిధంగా నిర్వహింపబడుతున్నవో, అవి ఏవిధంగా వ్యాపారాన్ని ప్రోత్సహించుటకు సహాయపడుచున్నవో వివరించారు.

శ్రీ పి. ఆర్. నమ్మాళ్వార్ గారు వందనము లర్పించుటతో సభ ముగిసింది.

రిజర్వుడు స్థానాలకు ఎన్నికైన అభ్యర్థుల సమావేశం

మద్రాసు, మార్చి 14: వివిధపార్టీల టిక్కెట్లపై, రాష్ట్ర శాసనసభకు పార్లమెంటుకు రిజర్వుడు స్థానాలకు ఎన్నికైన కొందరు అభ్యర్థుల అభినందన సమావేశం ఈ 12 వ తేదీన అదియూలంగారి అధ్యక్షతన ఆర్కినియం విధి సెంట్ మేరిస్ హాలులో జరిగింది.

గాజేశ్వరరావు ఎం. ఎల్. ఎ, డి. దశరథన్ ఎం. ఎల్. ఎ, ఆర్. జార్జ్, కె. యం. స్వామి, ఆర్. టి. యస్. మూర్తి సత్యవాణిముత్తు, వి. పి. మురుగయన్, ధనపాల్ ప్రభృతులు సభలో ప్రసంగించారు.

రాజ్యాంగ చట్టంక్రింద 10 యేండ్లు వరకూ తమకున్న ప్రత్యేక హక్కులను వినియోగించుకొని, వెనుకబడిన జాతీయులను అన్ని విధాల ఉద్ధరించేందుకు గాని, రిజర్వుడుస్థానాలకు ఎన్నికైన యీ అభ్యర్థులంతా, ఏ పార్టీకి చెందినప్పటికీ, కలసి కట్టుగా పనిచేయాలని సమావేశంలో తీర్మానించుకొన్నారు.

గ్రామాలలో సవర్ణ హిందువుల యిండ్లపక్కనే యిండ్లు కట్టుకొని నివాసాలని చేరీలను రద్దుచేసి నేయాలని, బంజరు పారంబోకులు మొదలైనవాటిని వెనుకబడిన జాతులకు యిప్పించాలని, ప్రభుత్వాన్ని కోరుతూ మరికొన్ని తీర్మానాలు చేశారు.

గోదావరీ కృష్ణానదీజలాలసద్వినియోగానికి సత్వరచర్య లవసరం

మద్రాసు వ్యవసాయమండలిసభతీర్మానం: రాయలసీమ క్షామపరిస్థితులనుతొలగించాలని విజ్ఞప్తి

మదరాసు, మార్చి 16: కృష్ణాగోదావరీనదీ జలాల సద్వినియోగమునకు సత్వరచర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ నిన్న సాయంత్రం మదరాసు వ్యవసాయ మండలి మహాజనసభి హాల్లో సమావేశమై తీర్మానం చేశారు. సభకు శ్రీ బెజవాడ గాను చంద్రా రెడ్డిగారు అధ్యక్షతవహించారు.

భూమి శిస్తు సంస్కరణల సంఘం వారు నివేదిక తయారు చేయుటప్పటికి ఇప్పటికి పరిస్థితులు క్షీణదశలోకి రావటం ప్రారంభించి నందునను కమిటి వారి శిఫార్సుల ఫలితంగా భీతావహం కలిగి ఉత్పత్తిని అధికం చేసే సంకల్పం సన్నగిలటం ప్రారంభించి నందునను పైకమిటివారి శిఫార్సులను ఆధారంచేసుకొని శాసన తీర్మానాలికి పూనుకోవలదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానము, రాయలసీమలో క్షామ పరిస్థితులను తొలగించుటకు వెంటనే చర్యలు తీసుకొనవలసిందిగ కోరుతూ మరొక తీర్మానం చేశారు.

శ్రీ బి. నటరాజన్ గారు ప్రసంగిస్తూ భూమిలేని వారిని కూడా సంఘంలో సభ్యులుగచేర్చుకోవాలని అన్నారు.

గౌరవ కార్యదర్శి శ్రీ డి. మునికన్నయ్యగారు వార్షిక నివేదికను సమర్పిస్తూ రామపాద సాగర్, కృష్ణా పెన్నారు ప్రాజెక్టుల పరిశీలన నిమిత్తం సాంకేతిక నిపుణులను నియమించాలని సంఘం చేసిన సూచనను వున్న నిపుణులు పరిశీలిస్తే చాలునని చెప్పి అంగీకరించ పోయినా దరిమిలా కేంద్ర ప్రభుత్వం ఖోస్లాకమిటీని నియమించిందని చెప్పారు.

శ్రీ రామచంద్రా రెడ్డిగారు అధ్యక్షోపన్యాసంలో ఎన్నిక ఫలితాలను బట్టి ఉపాధ్యాయులు, పట్టభద్రులు కంటే వ్యవసాయకులకు శాసనసభల్లో ప్రత్యేక ప్రాతినిధ్యం వుండుట అవసరంగా కనిపిస్తోందన్నారు.

కృష్ణా, గోదావరీ జలాల సద్వినియోగావశ్యకతగూర్చి మాట్లాడుతూ శ్రేయోరాజ్యపురోభివృద్ధికి దేశంలోని వనరుల పంపిణీ విషయంలో పొరుగులందరూ పరస్పరం సుహృద్భావంతో మెలుగుట అవసరమని అన్నారు.

కంట్రోళ్లు దుష్పరిణామాలు గూర్చి చెపుతూ కంట్రోళ్లను తీసివేసి వస్తువులన్నీ తీరిపోతాయని శ్రీ రామచంద్రా రెడ్డిగారన్నారు.

తీర్మానాలు

కొత్తగవర్నరు శ్రీ శ్రీ ప్రకాశగారికి స్వాగతమిచ్చి ఒక వ్యవసాయ ప్రవీణుని లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడుగ నామినేటు చేయవలసిందిగ కోరుతూ తీర్మానించారు.

వ్యవసాయోత్పత్తి, ముఖ్యంగా బెల్లం, కందసారిలాంటి వస్తువులకు ధర గిట్టుబాటు అయ్యేటట్లుగ తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

అధికాహారోత్పత్తి నిమిత్తం, సంఘక్షేమం దృష్ట్యా సాసుకు లాయకీఅయిన బంజర్లను భూమిలేని దీనదారికి పంచిపెట్టాలని వ్యవసాయమండలివారు అభిప్రాయపడ్డారు.

ధాన్యనిలకరణధరలను పెంచినందుకు సంతృప్తి తెలుపుతూ ఈ పెంపకమును వాడకందార్ల మీద వేయవలదని సూచించారు.

శ్రీ రామచంద్రా రెడ్డిగారు మరల మండలి అధ్యక్షుడుగను శ్రీ యస్. ముత్తయ్య మొదలియార్ ఇ. వి. సుందర రెడ్డి, బి. పి. శేషారెడ్డి, యస్. ఆర్. సామయప్ప మొదలియార్, కె. సీతారామ రెడ్డియార్ గార్లు ఉపాధ్యక్షులుగనూ, శ్రీ డి. మునికన్నయ్యగారు కార్యదర్శిగనూ ఎన్నుకోబడ్డారు. శ్రీ బి. రంగస్వామిరెడ్డి, కె. వెంకటస్వామి నాయుడుగారు ప్రాంతీయ కార్యదర్శులుగ ఎన్నికయ్యారు.

ఢిల్లీలో ఆసియా నాటకోత్సవాలు

న్యూఢిల్లీ, మార్చి 15: ఢిల్లీ ఐక్యరాజ్య సంస్థ, భారతి ఐక్యరాజ్య సంస్థల ఆధ్వర్యాన న్యూఢిల్లీ వేబల్ థియేటర్‌లో ఆసియా నాటకోత్సవాలు ఏర్పాటు చేయబడ్డవి. ఇవి మార్చి 28, 30 ఏప్రిల్ 6, 13 తేదీలలో జరుగుతవి.

ఇందులో పర్షియా, ఈజిప్టు, జపాన్, రష్యా, చైనా, ఇండియాలు పాల్గొంటున్నవి. అవి వేసే నాటకాలూ, వాటి హిందీ పేర్లు ఈ కింద నెప్పబడ్డవి.

పర్షియా-మూర్గ్-ఇ-హం సాయా (పడోపకీమూర్గ్) ఈజిప్టు - షరుల్ ముంతే రా (ఖుద్ ఖుషీ) జపాన్ - రైసాక్ (రక్షిత్ జార్ అంకూ); రష్యా మాస్కో కారకర్ (మాస్కో చరిత్ర); చైనా - పాయ్‌మూవ్ న్యూ (బ్రోర్ తెజ్ సుబోహోగయా); ఇండియా - (1) సరాయ్‌కీ బహార్ (2) ముక్తీకిపర్ పర్.

చైనావేసే నాటకం బైడ్ హెర్డ్ గరల్ అనే సినిమాకథ ఈ చిత్రం ఈ మధ్య జరిగిన అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనాల్లో ప్రదర్శించబడ్డది.

ఈ నాటకోత్సవాలకు కావలసిన సన్నాహాలు చేసేనిమిత్తం హాకృష్ణ మెహతాజ్ గారి అధ్యక్షతన ఒక సంఘం ఏర్పాటయింది.

ఏ. ఐ. సి. సి. సభ

మార్చి 22న కలకత్తాలో ప్రారంభం

కలకత్తా మార్చి 15: అ. భా. కాంగ్రెస్ కమిటి ద. కలకత్తా యందలి సమావరం కొర్దున మార్చి 22 తేదీ సాయంత్రం 3 గంటలకు సమావేశమవుతుందని అధికార రీత్యా ప్రకటన వెలువడింది. కాంగ్రెస్ అధ్యక్షుడు పండితి నెహ్రూ మార్చి 21 తేదీ మధ్యాహ్నం విమానంలో వచ్చి సరాసరి వర్కింగ్ కమిటి సభకు నెళ్లుతారు. ఈ వర్కింగ్ కమిటీ సభ 21 వ తేదీ సాయం॥ 4 గంటలకు సరోవరమైదానములో ఒక షడారంలో జరుగుతుంది. మరుసాటి ఉదయం గూడ సభ జరుగుతుంది. ఎన్నికల అనంతరం దేశంలో యేర్పడిన పరిస్థితులను గూర్చిన్నీ, కాంగ్రెస్ నిబంధనావళి సవరణలను గూర్చిన్నీ ఏ. ఐ. సి. సి. చర్చలు జరుపుతుందని బి. పి. సి. సి. అధ్యక్షుడు అతుల్య ఘోష్ నేడు సూచించారు.

కాంగ్రెస్ నిబంధనావళి సవరణలు: ప్రాథమిక సభ్యత్వి ఋసుము తగ్గించడము; ఎసెంబ్లి నియోజక వర్గాన్ని బట్టి ప్రాథమిక కాంగ్రెస్ సంఘాన్ని నిర్మించుము ముందు యేర్పరుపదలుస్తున్న నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ప్రస్తుత జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రత్యేక కంట్రోలులో వుంటుంది. రాణా కమిటీల స్థానాన్ని పంచాయితీ సంఘాల స్థానాన్ని ఆక్రమిస్తుంది.

350 మంది సభ్యులలో 300 మంది, రాష్ట్రాల ముఖ్య మంత్రులు, ఇతర మంత్రులు సభకు హాజరవుతారు. ఎలివార్ రాజు వెట్టుసతి, విదేశీయ రాయబారుల నేకులు గూడా సుప్రసిద్ధ ప్రేక్షకులుగా సభకు వస్తారు. సరోవరమైదానంలో సర్వ సౌకర్యాలూ కల ఒక చిన్న పట్టణం నిర్మింపబడుతూ వున్నది. మార్చి 20న కలకత్తాలో ఏ. ఐ. సి. సి. కార్యాలయం తెరుస్తారు. ఏ. ఐ. సి. సి. సి తో బాటు అనేక సభలు, సమావేశాలు, ముఖ్యంగా భారత జాతీయ రెడ్ యూనియను సభ వైజ్ఞానిక సభ మున్నగునవి జరుగుతాయి. మార్చి 22 తేదీ ఉదయం పండితి నెహ్రూ పతాక ప్రతిష్ఠాపనోత్సవం జరుపుతారు. కాంగ్రెస్ వర్కర్ల సభలోను, శాసన సభ్యుల సభలోను ఉపన్యసిస్తారు. సభకు వచ్చే వారిని ఆహ్వానించడానికి స్టేట్స్, హరిజన్ సేవా సంఘాలలోను, డంగరి విమానాశ్రయం వద్దను ఆహ్వాన సంఘంవారు కౌంటర్లు యేర్పరుస్తారు.

కేరళ సలహాదారు నియామకం

తానుపిళ్లై నిరసన

ట్రివాండ్రం, మార్చి 15: "కేరళమును మైసూరును 'బి' తరగతి రాష్ట్రాల్లో చేర్చినా రాజ్యాంగ విధానము నందలి 371 సెక్షను ఇట్టి రాష్ట్రాల కోసం ఉద్దేశించబడలేదని కీ. శే. పట్టాభి పటేలు హామీ యిచ్చాడు" అని కేరళ సోషలిస్టుపార్టీ నాయకుడు న్నూ, ఇదివరలో కాంగ్రెసు నాయకుడుగా వున్నవాడునూ అయిన శ్రీ పట్టోమ్ తానుపిళ్లైగారు కేరళానికి సలహాదారు నియామకం విషయమైవ్యాఖ్యానిస్తూ అన్నారు.

ఈ నియామకము కేరళమునకు అవమానకరమని తిరువాన్‌కూరుజిల్లా కాంగ్రెసు సంఘం నిన్న ఒక తీర్మానంలో ప్రకటించింది; ఈ నిర్ణయాన్ని రద్దు చేసుకోవాలని భారత ప్రభుత్వాన్ని కోరింది. ఈ తీర్మానాన్ని గూర్చి శ్రీ తానుపిళ్లై వ్యాఖ్యానిస్తూ కేరళమును యీ స్థితికి దెచ్చిన కాంగ్రెసు నల్లజండాల విషయమై ప్రస్తావించవలసివ్వు పుట్టిస్తున్నదన్నారు.

తిరువాన్‌కూరు మాజీ అడ్వొకేటు జనరలు శ్రీ కృష్ణపిళ్లైగారు ఒక ప్రకటన చేస్తూ ఈ నియామకాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు.

యుద్ధఖైదీల శిబిరంలో దొమ్మీ

టోకియో, మార్చి 15: గురువారం ప్రొద్దున కోజెడో దీవిలో యుద్ధఖైదీల శిబిరంలో జరిగిన దొమ్మీ ఫలితంగా 12 మంది కమ్యూనిస్టు యుద్ధఖైదీలు హతులైనారు. 26 మంది గాయపడ్డారు. వీరుకాక ఒక అమెరికన్ ఆఫీసరు ఒక దక్షిణ కొరియన్ పౌరుడు కూడా గాయపడ్డాడు.

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థకు కమ్యూనిస్టు అధికారులకు ఈ విషయం వంటనే తెలియజేయబడింది. రెడ్ క్రాస్ సంస్థ ఈ సంఘటనను గురించి దర్యాప్తు జరుపుతుంది. యుద్ధఖైదీలు శిబిరం పక్కగా పోతున్న ఒక పటాలం మీద రాళ్లు రువ్వటంతో అల్లరి ప్రారంభమై చివరకు అది గార్డులు తుపాకులు కాల్చటం వరకు వచ్చింది.

పర్షియా నూనె సమస్య

ప్రపంచ బ్యాంకు ప్రయత్నాల వైఫల్యం?

జెహరాన్, మార్చి 15: పర్షియా పెట్రోలు వివాదము పరిష్కరించడానికి అంతర్జాతీయ బాంకు చేసున్న ప్రయత్నాలు విఫలమైంట్లు తెలుస్తున్నది.

బాంకు ప్రతినిధులు వచ్చే వారం ఆరంభంలో జెహరాన్‌నుంచి అమెరికాకు తిరిగిపోవాలని ఉద్దేశిస్తున్నారు.

పర్షియా ప్రభుత్వం తినంతిట తాను అర్జిస్తే నేతిప్ప బాంకు ప్రతినిధులుగాని బ్రిటిషు ప్రభుత్వం గాని యిక మళ్లీ ఈ రాయబారాలు పునః ప్రారంభించ దలచుతో లేదని తెలుస్తున్నది.

అంతర్జాతీయ బాంకుకు పెర్షియా ప్రభుత్వానికి జరిగిన రాయబారాల పర్యవసానం ఏమిటని ప్రశ్నించగా, పెర్షియా ప్రభుత్వ రాయబారసంఘ సభ్యుడు మా పీ బీ ఇలా అన్నాడు: పెర్షియా తన పెట్రోలు గనులను జాతీయం చేసిందనే విషయం భారతి ప్రతినిధులకు ఎక్కడా మనస్సుకు పట్టినట్టు లేదు. వారానిషయం గుర్తించేవుంటే పెట్రోలు గనులపై కంట్రోలు మనే జ్ఞానంటు ఎవరిచేతిలో ఉండాలి అనే విషయమై ఇంత అనవసరమైన రభస జరిగివుండేది కాదు.

ఈ అవకాశం జారవిడుచు కున్నారా, యిక మీకూ మాకు రాయబారాలు ఇంతటితో సమాప్తమని బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధి జార్జి మిడిల్టన్ పెర్షియా ప్రభుత్వానికి ఆఖరుసారిగా హెచ్చరిక చేసినట్లు తెలుస్తున్నది.

బ్రిటిషు సాంకేతిక నిపుణులపట్ల వివక్ష చూపటం న్యాయంకాదని బ్రిటిషు ప్రతినిధి క్రిందటివారంలో పెర్షియా ప్రభుత్వానికి స్పష్టం చేసినట్లుగూడా తెలుస్తున్నది.

అంతర్జాతీయ బాంకు ప్రతినిధివర్గం ఈరాత్రి పెర్షియా రాయబారసంఘంలో మళ్ళీ సమావేశం అవుతుంది.

బాంకు ప్రతినిధులు అమెరికాకు తిరలిపోయే ముందు, ఇంతవరకు జరిగిన రాయబారాలనురించి పెర్షియా ప్రభుత్వము బాంకు ప్రతినిధులూ సంయుక్తంగా ఒక ప్రకటన జారీచేస్తారు.

త్వరలో ఈజిప్టు పార్లమెంటు రద్దు?

లిబరల్ పార్టీ నాయకుని సూచన

కైరో, మార్చి 15: ఈజిప్టుప్రభుత్వం ప్రస్తుత పార్లమెంటును త్వరలో నే రద్దుచేసి మళ్లీ కొత్తఎన్నికలు జరపగలదని తాము భావిస్తున్నట్లుగా లిబరల్ కాన్స్టిట్యూషనల్ పార్టీనాయకుడు డా॥ హుస్సేన్ హేకల్ పాషా ఈ వేళ యిక్కడ ప్రకటించారు. ఈ లిబరల్ పార్టీ వఫద్ పార్టీకి వ్యతిరేకమైనది, ప్రస్తుత ప్రభుత్వాన్ని ఈపార్టీ సభ్యులు బలపరుస్తున్నారు. క్రిందటి అక్టోబరులో ఆంగ్లో - ఈజిప్షన్ సంధి ఒడంబడికను వఫద్ ప్రభుత్వం రద్దు చేసినప్పుడు తిక్కన ఇతర పార్టీలతోపాటు తమ పార్టీగూడా ఆచర్యను హర్షించిందనీ, కాని ఆతర్వాతి నుంచి వఫద్ ప్రభుత్వం అనుసరించిన వి

శీఘ్ర అమ్మకము

మద్రాసు జేపేరీ నెం. 9 రు, రండాల్సు రోడ్డువందు, విశాలమైన కాంపౌండు కలిగి, ఆఫీసులకు, వ్యాపారమునకు, స్టూడియోకు, హోటలుకు, లేబిక పరిశ్రమలకు వగైరాలకు పనికి వచ్చు "Thaxted" బంగాళా అమ్మబడును. క్లీన్ టైటిలు. ఖాళీగా స్వాధీనము చేయబడును. ఏరియా 88 గ్రౌండ్లు 1485 చ. అడుగులు. బ్రోకరు లేరు. నికరం ఖరీదు రు. 1,50,000/-

వివరములకు: Advocate, C/o "THE HINDU" MADRAS.

టెండర్లు

అనంతపురం జిల్లాబోర్డు ఆఫీసు.

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 1952-53 సంవత్సరమునకు అనంతపురం జిల్లాబోర్డుకు కావలసిన స్టేషనరీ సామానుల సీలు టెండర్లు 12-4-52 వ తేది 8 గంటల లోపల పంపుకోవలెను. టెండర్లు ప్రకటన, దరఖాస్తు మైన పంపబడును.

(సం) కే. వి. వేమా రెడ్డి, 6-3-52. ప్రెసిడెంటు.

పోలీసు డిపార్టుమెంటు

(ఫైర్ సర్వీస్ బ్రాంచి)

వేలము నోటీసు

అంబ్యులెన్సు MDC 885

G. M. C. 1940 విజయవాడలో నార్త్ రింగ్ రోడ్డు పాపులవద్ద 21-3-52 తేది ఉదయము 10 గంటలకు బహిరంగ వేలములో అమ్మబడును. అమ్మకము షరతులు దిగువ సంతకము దారునుండి పొందవచ్చును.

డిస్ట్రిక్టు ఫైర్ ఆఫీసరు, కృష్ణా, మచిలీపట్టణము.

చిట్ టెండరు నోటీసు

హైవేసు డిపార్టుమెంటు

విశాఖపట్టణము జిల్లాలో యీ దిగువ యుదహరించిన వంతెన నిర్మాణమునకు సీలువేసిన టెండర్లు నూపరింటెండింగు యింజనీరు కాకినాడ వారిచే 16-4-52 తేది సాయంత్రము 3 గంటల (I. S. T.) వరకు వారి ఆఫీసులో తీసుకొనబడును. ఆ రోజు సాయంత్రము 3 గంటల 15 నిమిషములకు (I. S. T.) టెండర్లు తెరువబడును.

పనిపేరు:

1. విజయవగరము కొత్తవలస రోడ్డు 6/3-5 మైలులో గోస్తనదిమీద వంతెన నిర్మాణము.

ధరావత్తు సొమ్ము రు. 6300

విజయవగరము చౌదరారోడ్డు 14/6 మైలులో గోస్తనదిమీద వంతెన నిర్మాణము.

ధరావత్తు సొమ్ము రు 4,000

2. టెండరు తాలూకు వివరములు, ప్లానులు, షెడ్యూళ్లు, తత్సంబంధములైన యితర డాక్యుమెంటులు ఒక్కొక్క సెటు 1-8 ఖరీదుగా. 50—0—0+సర్వీసు టాక్సు రు. 0—12—6 (తిరిగి వాపసు కాబడదు) 15-3-52 తేదినుండి 12-4-52 వరకు ఆఫీసు పనిచేయు దినములలో పై సొమ్ము చెల్లించిన ఫలానాతో దరఖాస్తుమీద ఆఫీసు మేనేజరువారి వద్ద పొందవచ్చును.

3. టెండరులో పై యుదహరించిన ప్రధమభాగవత్తు సొమ్ము చలానా యున్నూ, టెండరు నోటీసు మూడవ పేరాలో వుదహరించిన ఇన్‌కమ్ టాక్సు సర్టిఫికెటుయున్నూ లేకుండ జతిపర్చరాదు.

(Sd) M. N. KAMATH,
Superintending Engineer,
Highways, 1st Circle, Kakinada,
7—3—52.

హైవేసు సూపర్నింటెండింగు ఇంజనీరు ఆఫీసు, కాకినాడ. 7-3-52.

పైకప్పు కడ్డీలు

పర్మిట్లు లేకుండ పైకప్పు కడ్డీలు 5/8", 1/2", 3/8", 1/4" డయామీటరు సైజులలో సప్లయి చేయబడును. వాడుక దాట్లు ప్రాయండి. మాసిస్, రాయపురం, మద్రాసు.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్డాఫీసు: మద్రాసు

లోకల్ ఆఫీసులు

ఎస్ప్లనేడ్, సౌకార్‌పేట, ఎగ్మూరు, ట్రిప్లికేన్, మౌంట్ రోడ్డు, రాయపేట, మైలాపూరు, త్యాగరాయనగర్, పెరియమెట్టు, పరసువాకం, రాయపురం, తాంబరం (Sub-urban)

మద్రాసు రాష్ట్రంలోని అన్ని ముఖ్య ప్రదేశములందును, బొంబాయి, ఢిల్లీ, బ్రాంచీలు, సబ్ ఆఫీసులుకలవు

మూలధనము

చందాచేసినది : రు. 72,00,000
చెల్లించినది : రు 53,00,000
రిజర్వు ఫండ్ : రు. 62,00,000

అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారం చేయబడును.

ఎస్. గోపాల అయ్యర్, సెక్రటరి.

'ప్రజల శక్తి బాగా క్షీణించక ముందే సహాయకార్యక్రమాన్ని ప్రారంభించండి'

రాయలసీమ క్షామ నిర్మూలనకు 10 కోట్లు కావాలని కోటిరెడ్డిగారి ప్రకటన

మద్రాసు, మార్చి 15: రాయలసీమ జిల్లాలలో యేర్పడిన దారుణ క్షామపరిస్థితుల నివారణకు తక్షణం అవలంబించాల్సిన పనుల విషయమై ప్రభుత్వానికి నివేదిస్తూ, సత్వర సహాయానికై సోదర ఆంధ్రప్రజలకు ఆ ప్రాంతాల ప్రముఖులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇటీవల ఆయా జిల్లాలలో తమ పర్యటనానుభవమునుబట్టి, రాయలసీమ పరిస్థితి హృదయ విదారకంగా ఉన్నదని, ఈ కరువుకాటకాల నిర్మూలనకు యెంత ఖర్చైనా సరే ప్రభుత్వం వెనుదీయరాదని, యెంత తక్కువగా అంచనా వేసినా 10 కోట్ల రూ. లుఅయినా అవసరమని కడప కోటిరెడ్డి ఎం. ఎల్. ఎ. గారు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. ఉదారులైన ప్రజలు ఈ విపత్కాలంలో విరివిగా సహాయపడి, శాశ్వతంగా రాయలసీమ ప్రజల కృతజ్ఞత పొందండి అని వీరు విజ్ఞప్తి చేస్తున్నారు.

కోటిరెడ్డిగారు తమ ప్రకటనలో యిలా తెలిపారు:

"ఇటీవల రాయలసీమ జిల్లాలలో పర్యటించే అవకాశం కలిగింది. నా పర్యటనవల్ల, చిత్తూరుజిల్లా యానత్తు, పెద్దముడియంఫిర్కా, కర్నూలు, కడప కాల్వ ఆయకట్టు ప్రాంతాలు తిప్ప, మిగతా కడపజిల్లా, కర్నూలు జిల్లాలో మూడింట రెండు వంతులు, అనంతపురం జిల్లాలో ఐదింట నాలుగు వంతులు క్షామంచేత పీడింపబడుతున్న వి. మధ్యతరగతి ప్రజలు, బీదసాదలు, ఆకటి బాధచే అలమటిస్తున్నారు. అనేకచోట్ల త్రాగుటకు నీరుగూడా లేదు. మేతలేక పశువులు చనిపోతున్నవి. కొన్ని ప్రాంతాలలో ధాన్యం పండలు తగ్గినా, కొద్దోగొప్పా ధాన్యం దొరకుతున్నా కొనుక్కొనేందుకు ప్రజలవద్ద డబ్బులేదు. అప్పుపాప్పులతో గడపగలకాలం యేనాడో తీరిపోయింది. యెక్కడా అప్పు పుట్టడం లేదు. మధ్యతరగతి, కూలి, జనానికి ఋణాలు మంజూరు చేయడం యెంతో అవసరమో, జీవనభృతి ఋణాలకోసం ప్రజలు పడే తాపత్రయాన్ని బట్టి తెలుసుకోవచ్చు. తమ బ్రతుకుకోసం, ప్రభుత్వం యిచ్చే ఉచితసహాయంపై ఆధారపడేకన్నా, కష్టించి పనిచేసి జీవనోపాధి సంపాదించుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. కాని పనిదొరకడం లేదు.

ఒక్క కడపజిల్లా ఉదాహరణగా తీసుకొందాం. ఈ జిల్లాలో 5 లక్షల మంది ప్రజలు మొత్తం జనాభాలో సగం రోజు కూలీమీద బ్రతుకవలసి ఉన్నది. ఈ అయిదులక్షలమందిలో అంతా సంపాదించేవాళ్లు కొరు. ప్రతి యిద్దరు సంపాదనపరులు. 5 గురిని పోషించాల్సిఉంది. ఆకలిమంటలు లేకుండా చేయాలంటే రోజుకు 1 రు. చొ॥న ప్రభుత్వం యీ ఒక్క జిల్లాలో సు 8 కోట్ల రూ.లు ఖర్చుచేయాల్సి ఉంటుంది.

శాశ్వతప్రయోజనాన్నిచ్చే మైనరు మేజరు ఇరిగేషన్ పనులను, ప్రారంభించాలి. వ్యవసాయానికి ఉపయోగపడేబావులను, మంచినీటి బావులను త్రివ్వించాలి. బావులను పూడికతీయించి లోతుగా త్రివ్వించుకొనే నిమిత్తం వడ్డీ లేకుండా రైతులకు అప్పు లివ్వాలి. క్షామపీడితమైన రాయలసీమకు సంబంధించినంతవరకు బావుల సబ్సిడీ స్కీము ను పునరుద్ధరించాలి. కొత్తబావులను త్రివ్వడానికి గానిఉన్న బావులను లోతు చేయించడానికి గాని వీలులేనిచోట్ల వర్షపునీరు నిల్వచేసేందుకు కోనేర్లను కుంటలను మరమ్మత్తు చేయించడం, కొత్తవాటిని త్రివ్వించడం చేయాలి.

ఏ సహాయ కార్యక్రమమైనా తక్షణం ప్రారంభించాలి. ప్రజలలో సత్తువ ఉడిగి పనిచేయలేని స్థితిలో యేకార్యక్రమం ప్రారంభించినా ప్రయోజనం ఉండదు. డబ్బు దండుగకూడా. ఎక్కడికక్కడ ప్రతి గ్రామానికి యేదోవిధమైన పని చూపించాలి. గంజి కేంద్రాలసంఖ్యను పెంచాలి. మంచి రకంగంజి, తగినంత లభ్యపడేట్లు చూడాలి."

బద్వేలు తాలూకా కరువు బాధితుల మహాసభ సూచన

ఈ నెల 10 వ తేదీ మధ్యాహ్నం పోరుమామిళ్ల మునిసిపాలిటీ బంగళాలలో, పార్లమెంటు సభ్యుడు బై. ఈశ్వరరెడ్డిగారి అధ్యక్షతన బద్వేలుతాలూకా కరవుబాధితుల మహాసభ జరిగినది. కాంగ్రెసు కమ్యూనిస్టు పోషలిస్టు మొదలు వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు సభకు హాజరైనారు. కన్నెవరేటిపూరు సుబ్బారావుగారు తాలూకా పరిస్థితులను సమీక్షిస్తూ అనేక గ్రామాలలో ప్రజలు పస్తులు పడి ఉంటున్నారని, పరిస్థితులు యిలాగే ఉంటే, యింకో నెలరోజుల్లో ఆకలి చావులు తప్పవని హెచ్చరించారు.

చిదానందం ఎం. ఎల్. ఎ. గారు మాట్లాడుతూ, ప్రభుత్వం వెంటనే పనిలేకు ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోవాలని కోరారు. అధ్యక్షులు శ్రీ. ఈశ్వర రెడ్డిగారు మాట్లాడుతూ, కడపజిల్లాలో కరువు పరిస్థితులు దారుణంగా ఉన్నాయని ప్రజలు, ప్రజాసంఘాలు, శాసనసభా సభ్యులు, రాజకీయ భేదాలతో నిమిత్తంలేకుండా కరువు బాధితులకు రక్షణకు, కలసి కట్టుగా పనిచేయాలని హెచ్చరించారు.

తరువాతి సభలో యీ తీర్మానాలు చేయబడినవి:

కడపజిల్లాను కరవు ప్రాంతంగా ప్రకటించి, మేజరు మైనరు ఇరిగేషన్ పనులను, గొడ్డుపనులను వెంటనే ప్రారంభించాలి.

దిగువ సగిలేరు ప్రాజెక్టు నిర్మాణానికి పోరుమామిళ్ల కాల్వను సక్రమస్థితిలో ఉంచడానికి, రాజంపాలెం చెరువుకు అలుగు పెంచి, కట్టఎత్తుగా పోయించడానికి, అంచనాలు సిద్ధంగా ఉన్న కమ్మవారిపల్లి చెర్వు, లింగాలదిన్నె చెర్వు, కొత్తచెర్వు (భూమిరెడ్డిపల్లి) వంకటాపురం చెర్వుకు, వగలకాల్వ మజేరు (ప్రాజెక్టు, అంబవరం చెర్వు సాలిశెట్టిపల్లె చెర్వు, ఇటుగుట్లపాడు చెర్వు, తంబళ్లపల్లె, రామాపురం, వరికంట్ల, నాగిశెట్టిపల్లె చెర్వులను మరమ్మత్తు చేయించడానికి పూనుకోవాలి.

ఓబులాపురంనుండి, నరసాపురం మీదుగా వరికుంట్లకు ఒక రోడ్డు వేయించాలి.

ఆస్తిలేని బీదప్రజలకు ఉచితంగా జీవనభృతి కల్పించాలి.

రెండు సంవత్సరాలుగా వర్షాలు లేనందున తాలూకాలో బావులన్నీ ఎండిపోయి నీటికరవేర్పడింది. ఆకులనారాయణపల్లె, నాయునిపల్లె వారి కుంట్ల గ్రామాలలో పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉన్నవి. ప్రభుత్వం వెంటనే లారీలద్వారా వీరు పరిపాలనా చేయుంచాలి. తరువాత, ఒ. నారపు రెడ్డిగారు అధ్యక్షులుగా చేకూరు సుబ్బారావుగారు కార్యదర్శిగా శ్రీయుతులు చిదానందం ఎం. ఎల్. ఎ. బి. రామిరెడ్డి (ప్రదేశ కాంగ్రెసు సభ్యుడు) ఎ. వి. సుబ్బయ్య, కూడపాటి సుబ్బరాయుడు పి. నరసింహారెడ్డి, మహమ్మద్ ఖాసిం, చింతలపల్లి వెంకటసుబ్బయ్య వెంకటరెడ్డి, రామిరెడ్డిగారలు సభ్యులుగా క్షామనివారణసంఘం యేర్పడింది. రాత్రి 8 గంటలకు బస్సుస్టాండులో బహిరంగసభ జరిగింది. క్షామనివారణ కమిటీద్వారా ప్రజలంతా సహాయం చేయాలని, చిదానందం, ఈశ్వరరెడ్డి ప్రభృతులు విజ్ఞప్తిచేశారు.

రాజంపేట తాలూకాలో నారింజతోటలకు రెమిషన్

కడప, మార్చి 14: రాజంపేట తాలూకాలో, వర్షాభావంచేత నష్టపడిన నారింజతోటలకు రెమిషన్ యిప్పించవలసిందిగా ప్రభుత్వానికి తాము శిఫారసుచేసినట్లు, జిల్లా కలెక్టరు సి. నివేకానందరావుగారు వెల్లడించారు. కలెక్టరుగారు పత్రికా విలేఖరులతో సంభాషిస్తు, గవర్నరుగారు సంకల్పించిన, పర్యటన కార్యక్రమం తమకింకా అందలేదని అన్నారు. గవర్నరుగారి పర్యటన ఫలితంగా, ప్రజలకు యితోధిక సహాయం లభించగలదని ఆశిస్తున్నానని అన్నారు. క్షామనివారణ పనులు మంజూరు అవడానికి, అనులు జగరడానికి మధ్య అనవసరమైన కాలవిలంబన లేకుండా చేయబడునని, తెలుస్తున్నది.

మద్రాసు ప్రభుత్వం, రాయలసీమ క్షామనివారణ పనులకుగాను కేంద్రప్రభుత్వాన్ని అర్థించిన 8 కోట్ల ద్రవ్య సహాయంతో, కడపజిల్లాకు యేనూతం లభించగలదను కొంటున్నారు అని విలేఖరులు అడిగగా, యీ జిల్లా విపరీతంగా కరువుదెబ్బకు గురియవడంబట్టి తగినంత వాటాయే లభించ గలదనుకొంటున్నానని జవాబుచెప్పారు.

ఇవాళ రాజంపేటకు వెళుతున్నానని క్షామనివారణకు తక్షణావశ్యకములైన పనులనుగురించి ప్రభుత్వానికి తెలిపెదనని గూడా కలెక్టరుగారు చెప్పారు.

జమ్ములమడుగులో ప్రజాపార్టీ క్షామనివారణ సంఘం

జమ్ములమడుగు తాలూకా కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీవారు యీనెల 9 వ తేదీన యం. చిబ్బరెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై, క్షామబాధా నివారణ సంఘాన్ని యేర్పాటుచేసుకొన్నారు. ఈ సంఘానికి అధ్యక్షులు కుండా రామయ్య (ఎం. ఎల్. ఎ) కార్యదర్శి పి. వి. కొండారెడ్డి మరో 15 మంది సభ్యులు.

అనంతపురం జిల్లాకలెక్టరు వద్దకు రైతుల రాయబారం

అనంతపురం, మార్చి 13: అనంతపురం తాలూకాలోని గ్రామగ్రామము నుండీ విచ్చేసిన వందలాది రైతులు నిన్న మధ్యాహ్నము జిల్లా రైతు సంఘాధ్యక్షులు శ్రీ టి. జానిరెడ్డి ఎం. ఎల్. ఎ. గారి నాయకత్వమున జిల్లాకలెక్టరు టి. జి. జేక్సు గారివద్దకు రాయబారముపెట్టి తాలూకాలో వ్యాపించిన కాటకపరిస్థితిని నివారణోపాయములను గూర్చి వివరించారు. చౌకధాన్యం డిపోలు స్థాపించవలెనని రిజర్వుఆడవులలో పులపరి లేక వేరుగడ్డి కొనుకొనుటకు ఉత్తర్విప్పించాలని మంచినీటి వసతి, కల్పించాలని శిస్తు రెమిషన్ యిప్పించాలని చేనేతవారికి సంబరునూలు సప్లయిచేయాలని శివాయి జమాభూములు బీదలకు లేకుండా బలవంతులు సాగుచేసుకొను చుండుటను నిషేధించాలని, మొదలగు కోరికలు తెలియపర్చారు.

తమ అధికారములో నున్నవాటిని గూర్చి వెంటనే ఉత్తర్వు చేయుదునని యు మిగతా వాటివిషయము ప్రభుత్వమునకు తెలియచేతుమనియు జిల్లా కలెక్టరుగారు చెప్పినట్లు తెలిసినది.

మున్షీ పర్యటనపట్ల అసంతృప్తి

మున్షీగారి వైఖరికి నిరసనసూచంగా నిన్న సాయంకాలము తాలూకా రైతుసంఘాధ్యక్షులగు శ్రీ యూపాత తారం నారాయణయ్యగారి అధ్యక్షతన బహిరంగసభ జరుపబడినది. కేంద్రప్రభుత్వ ఆహారశాఖామంత్రి మున్షీగారు రాయలసీమపంచారములో తాడిపత్రికి విచ్చేసినప్పుడు తమ గోడును చెప్పుకొనుటకు విచ్చేసిన వేలకొలది ప్రజలకు దర్శన అవకాశ మివ్వకుండా చూపిన నిర్లక్ష్యమునకు, క్షామప్రాంతములో విస్తారముగా సంచరించి నిజపరిస్థితి తెలుసుకొనకుండా త్రోవలోనే ఏవో కొన్ని గ్రామములకు అయిదునిమిషములు వెళ్ళి అధికారుల రిపోర్టుల ఆధారముతోనే తమ అభిప్రాయములు వెల్లడించుట ప్రజలలో చాల నిరుత్సాహమును కలిగించినదని తీవ్రముగా విమర్శిస్తూ శ్రీ టి. నాగిరెడ్డి ఎం. ఎల్. ఎ. శ్రీ బి. గోపాలకృష్ణ మొదలగువారు ప్రసంగించారు. వారిప్రజాఖరికి సభికుల నిరసనను వెల్లడించు తీర్మానము గావింపబడెను.

నాలుగు నెలలుగా మండలములోని అనేక ప్రాంతములలో కఱవేర్పడి ప్రజలు మీరపెట్టుకొనుచున్నను ప్రభుత్వము ఎట్టి విస్తారమగు కార్యక్రమమునకును పూనుకొనకుండుట శోచనీయమనియు, వెంటనే కఱవుపనులు గంజికేంద్రములు, చౌకడిపోలు ప్రారంభించి అన్నము నీళ్లు దొరకక అల్లాడుచున్న ప్రజలను సంరక్షించవలసినదిగా ప్రభుత్వమును అర్థించారు. (స్వ. వి.)

కర్నూలు జిల్లాలో భారతీ రంగా పర్యటన

కంభం, మార్చి 12: రాయలసీమ క్షామ నివారణ సంఘాధ్యక్షురాలు శ్రీమతి భారతీదేవి రంగాగారు యీ ఉదయం మార్కాపురం తాలూకాలో పర్యటన ప్రారంభించి గొబ్బూరు, బోయలపల్లె, సురిశేపల్లె, ముర్రారిపల్లె పీడికిలివారి పల్లె, నాయుడు పాళెం, కావలకుంట్ల, వెంకపరెడ్డి, మేడపి, త్రిపురాంతకం మొదలైన 20 గ్రామాలు చూచారు. ఏ గ్రామంలోనూ త్రాగే నీరు కనుపించలేదు. మైళ్ళ పొడుగున పొలాలు బీడులై ఉన్నాయి. భారతీదేవిగారు ప్రతిగ్రామంలోనూ ప్రజలను కలుసుకొని వారికష్టాలను విచారించి, తన్ని వారణకు ప్రభుత్వం సత్వర మే శ్రద్ధ వహించేటట్లు ప్రయత్నించగలనని చెప్పి వారిని పూరడించారు.

శ్రీమతి భారతీ దేవిగారు ఆంధ్రరాష్ట్ర కృషికలోక్ పార్టీ కార్యదర్శి పి. రాజగోపాలన్, కందుల ఓబులరెడ్డిగారితో కలసి యీ 10 వ కంబం తాలూకాలో పర్యటించారు. కృష్ణంశెట్టిపల్లెలో రంగారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ "నేను యింతవరకు చిత్తూరు అనంతపురం, కడప జిల్లాలలో తిరిగి వస్తున్నాను. ఎక్కడ చూడినా కరువే కండ్లెదుట తాండవిస్తున్నది. వెన్నులకు అంటుకుపోయిన పొట్టలు, గుంటలు పడిపోయిన కండ్లు, ఎముకలపోసులైన శరీరాలే అన్నిచోట్లా కనిపిస్తున్నాయి. మానవుల స్థితే యిలాఉంటే పశువుల స్థితి మరి చెప్పతరం గాకుండా వున్నది. వేలాది పశుగణం కసాయివాని కత్తికి ఎరఅయింది. ఎక్కడి పశువులు అక్కడ ఆకలికి ఆగలేక ఆకులు రాలినట్లు రాలిపోతున్నాయి." అని భారతీదేవిరంగాగారు అన్నారు.

అల్లీనగరంలో గంజిపోసే కేంద్రాన్ని చూచారు. అక్కడ ఉపయోగించిన జోన్నలు పుచ్చి వున్నందున ప్రజలు తాము ఆగంజి తాగలేకపోతున్నామని యీమెతో చెప్పుకొన్నారు.

కొమరోలుగ్రామ ప్రజలు తమకు గంజిబట్టలు సుద్దిగా చేసి పెట్టితే బాగుంటుందని తెలిపారు. కొమరోలునుంచి రాజుపాళెంమీదుగా గిద్దలూరుకు రోడ్డు వేయిస్తే తమకందరకూ పనులయినా దొరుకుతాయని తెలిపారు. అక్కడ జరిగిన బహిరంగసభలో ఓబులరెడ్డిగారు మాట్లాడుతూ ఈ తాలూకాలో యింతతీవ్రమవక్షోభం అలుముకొన్నప్పటికి ప్రభుత్వంయింకా దీనిని క్షామప్రాంతంగా ప్రకటించక పోయినందుకు నిరసనాన్ని తెలియచ్చారు. ప్రభుత్వం యిప్పటికైనా త్వరపడక్షామ నివారణ కార్యక్రమం అమలుజరుపక పోతే పరిస్థితులు చేయిదాటిపోగలవని భారతీదేవిగారు హెచ్చరిక చేశారు.

కొమరవోలునుంచి మోట గ్రామానికి వచ్చిన యీ బృందం బయ్యప్పరెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిపారు. ఇందుప్రసంగిస్తూ ఈ కరువు వెనకటి డొక్కలకరువును మించిపోతున్నదని భారతీదేవిగారు అన్నారు. పలకలపీడు గ్రామంలో పి. రాజగోపాల్ నాయుడుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ వీరంతా తమకస్థానాలు తీరకపోతే ప్రభుత్వంపై తిగినంతవత్తిడి తేవాలని చెప్పారు.

రాయపాడులో కందుల ఓబులరెడ్డిగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ రైతుకూలీలు సంఘటితమైతే నేతప్ప క్షామనివారణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగదని భారతీదేవిగారు అన్నారు.

తేదవారపు పేటలో ఏర్పాటైన బహిరంగసభలో మాట్లాడుతూ కొర్తికనుమప్రాజెక్టు నిర్మాణం జరిగివుంటే యీనాడు యింతి తీవ్రమైన క్షామం రాకపోయేదనీ యిప్పటికైనా ప్రభుత్వం పరిస్థితినిగుర్తించి ప్రజలకుతగినంత సహాయం తక్షణమే చేయకపోవటం శోచనీయమనీ శ్రీమతి భారతీదేవి అన్నారు. రైతులు తమ హక్కుల కోసం తామే పోరాటం కొనసాగించుకొంటేనే కాని రైతులలో కానికి మోక్షం లేదన్నారు. మిషనరీలు, విదేశాల నుంచి తీసుకునివచ్చే దుస్తులు ఆహారధాన్యాలు యిక్కడకు తెప్పించుకొనేందుకు అవకాశం ప్రభుత్వం కల్పించడం అవసరమని క్రైస్తవ సోదరుడు ఒకరుఅన్నారు.

ఎర్రగుడి బుక్కపట్నం కాల్వ త్రవ్వించాలని విజ్ఞప్తి

(ప్రొద్దుటూరు, మార్చి 13: జమ్ములమడుగు తాలూకా, తాళ్ళప్రొద్దుటూరు ఫిర్కా క్షామనివారణ సంఘ సభ్యులు సంయుక్తంగా యీ దిగువ ప్రకటన చేస్తున్నారు:

పోయిన సంవత్సరంకూడా మాఫీర్తా పూర్తిగా కఱవువల దెబ్బతిన్నది. ఈ సంవత్సరంకూడా క్షామం పేర్పడినందున పరిస్థితి చాలా విషమిస్తున్నది. అర్థకంగా వెనుకబడిన మాఫీర్కా గ్రామస్థులోని కూలీలు తమ జీవనభృతికి తుంగభద్రా మొదలగు ప్రాంతాలకు వలసపోతున్నారు. ఈ సందర్భములో మాఫీర్కాలో దాదాపు 600 ఎకరములకు పైగా సాగులోనికి, తెస్సువెట్టి అంచనాలు తయారై, పని ప్రారంభానికి సిద్ధముగా వున్నట్టి కూలీలకు జీవనాధారము కల్పించునట్టి ఎఱ్ఱగుడి, బుక్కపట్నం ఏటికాల్వల నిర్మాణం తక్షణం ప్రారంభించవలెనని; మాఫీర్తాలోని దత్తాపురం, వెనకయ్యకాల్వ, ఏటూరు గ్రామాలలో గంజికేంద్రాలను నెలకొల్పవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఉదార హృదయులైన లోడి ఆంధ్రసోదరులు, క్షామపీడితులకు తగు విధంగా ఆర్థిక సహాయం చేయవలెనని విజ్ఞప్తి చేస్తున్నాము.

సర్కారు ఆంధ్రుల సహాయానికి విజ్ఞప్తి

జమ్ములమడుగు తాలూకా క్షామనివారణ సంఘ కార్యదర్శి శ్రీ సి. వి. కొండారెడ్డిగారిట్లు ప్రకటిస్తున్నారు:

జమ్ములమడుగు తాలూకాలో క్షామప్రమాదం నిముష నిముషానికి విషమిస్తూవుంది. గత సంవత్సరంకూడా కఱవుకు గురియైన ముద్దనూరు, తిలమంచిపట్నం త్రాళ్లప్రొద్దుటూరు ఫిర్కాల పరిస్థితి మరీ అధ్వాన్నంగా వుంది. నిరుపేదలైన వారికనులు గొడ్లమాంసంతోనే బతుకు పాగిస్తున్నారు. ఈ సందర్భములో పంటలు పండిన సర్కారుజిల్లా ఆంధ్రహృదయులు, ఉదార హృదయంతో, క్షామ ప్రమాదానికి గురియైన మా తాలూకాకు ఆర్థికంగా సహాయం చేయవలెనని, విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వోద్యోగులు కూడా శక్తికొద్దీ వంచనలేకుండా ఈ ప్రమాదాన్నుండి ప్రజానీకాన్ని గట్టెక్కించుటకు కృషిచేయవలెనని విన్నవిస్తున్నాను.

కంభం తాలూకా క్షామనివారణ సంఘం

గిద్దలూరు, మార్చి 10: కంభం తాలూకా కాంగ్రెసు కార్యకర్తలు క్షామ ప్రాంతములనుంచి వచ్చిన ప్రముఖులు యీ నెల 6 వ తేదీ సాయంత్రం పీడితుల రంగారెడ్డి ఎం. ఎల్. ఎ. గారి అధ్యక్షతన సమావేశమై ఈ దిగువవారితో తాలూకా క్షామ నివారణసంఘము నేర్పాటుచేయుటకు తీర్మానించారు. అధ్యక్షులు: శ్రీ మట్టా వెంకటసుబ్బయ్య, కార్యదర్శులు: శ్రీయుతులు ఆవుల అంకిరెడ్డి, మొగిలిశెట్టి నరసింహులు, కోళాధికారి, మోదాల రంగయ్య, సభ్యులు శ్రీయుతులు కే. పి. శిరభరెడ్డి, డి. పి. రంగారెడ్డి, ఏ. సుబ్బారెడ్డి, పి. ఈశ్వరరెడ్డి (బోగోలు), పి. కిచ్చారెడ్డి, నరెడ్ల వెంకటరెడ్డి, కే. వెంకటరంగారెడ్డి, రంగశాయి (రాచర్ల), యం. భాస్కరరెడ్డి, శివాపురం పెద్దశెట్టిగారలతో కమిటీ యేర్పాటు చేయబడినది.

మంగళగిరి, మార్చి 13: లోగడ మలాలాపురంలో జరిగిన కంకేరు బాపయ్య హత్యసందర్భంలో పోలీసు సర్కిల్ యిన్‌స్పెక్టరు ఎం. మహబూబ్‌ఖాన్ సాహెబుగారు అనుమానంపై యర్రమాసు వేంకయ్య అను వతిని అరెస్టుచేశారు, జతకు యిచ్చిన అమాకీనిబట్టి పనికిలేక ఒకబావిలో నొక్కలి వగైరా పరికరాలు పోలీసులకు దొరికాయి. (స్వ. వి.)

రాయలసీమ క్షామ నివారణనిధి సేకరణ

19 న కాకినాడలో వివిధ పార్టీల ప్రతినిధుల సభ

రాజమండ్రి, మార్చి 14: తూర్పు గోదావరి జిల్లాబోర్డు అధ్యక్షుడు మారిశెట్టి పద్మనాభరావుగారి లేఖ తెలుపుతున్నారు:

"క్షామ పీడితులను రాయలసీమ ప్రజల సహాయం నిమిత్తం యీ జిల్లాలో ధనధాన్య రూపమున నిధివసూలు చేసి పంపుటకు ఒక జిల్లా కమిటీ యేర్పాటు చేయవలెనని సంకల్పమున్నది. ఇందు నిమిత్తం యీ నెల 19 వ తేదీ సాయంకాలం 4 గంటలకు కాకినాడలో జిల్లాబోర్డు కార్యాలయమందు, వివిధ రాజకీయ పార్టీల, సాంఘిక సంస్థల మహిళా సంఘాల ప్రతినిధులు సభ యేర్పాటు చేయబడినది. రాయలసీమ క్షామనివారణాపన్నులను వారంతా యీ సభకు హాజరు కావలెనని కోరుచున్నాను.

వడ్డీలేని ఋణాలిప్పించాలి

నంద్యాల పట్టణ కాంగ్రెసు కార్యదర్శి జి. సుబ్రమణ్యం గుప్తగారు, మార్కాపురం, కంభం, నంద్యాల కోయిలకుంట్ల తాలూకాల సందర్శించి యిలా వ్రాస్తున్నారు: "ఈ మూడు తాలూకాలలో, ప్రజలకు తినేందుకు తిండి, త్రాగేందుకు నీరు, పశువులకు మేతలేక అల్లాడి పోతున్నారు. తిండిగింజలు, పశుగ్రాసం పంపడం తక్షణ కర్తవ్యం. వీటిని కొనుక్కోగలందులకు వేద ప్రజలకు వడ్డీ లేకుండా ఋణాలు యిప్పించాలి.

రాజమండ్రి పట్టణ సోషలిస్టు పార్టీ సమావేశం

రాజమండ్రి, మార్చి 12: పట్టణ సోషలిస్టుపార్టీ సర్వసభ్య సమావేశము 9 తేదీన సయ్యద్ లాలుగారి రింటివద్ద పుల్లయ్యనాయుడుగారి అధ్యక్షతను జరిగినది.

క్షామనిధి వసూలుచేసేందుకు వి. నూకరాజు కన్వీనరుగా 9 మంది సభ్యులతో కమిటి యేర్పాటు చేయబడింది. వి. నూకరాజుగారిని పార్టీ సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. అతావుల్లాఖాన్, ఉన్నవ లక్ష్మీబాయమ్మగార్ల మరణమునకు సంతాపమును తెలుపుతూ తీర్మానించారు. ఖాన్ అబ్దుల్ గఫూరుఖాన్ గార్కి త్వరలో పూర్ణారోగ్య మివ్వమని భగవంతుని ప్రార్థిస్తూ-సరిహద్దు గాంధీ పట్ల పాకిస్థాన్ వైఖరిని, నిరసిస్తూ తీర్మానించారు. (స్వ. వి.)

రాయలసీమ క్షామనివారణకు తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం, మార్చి 12: రాయలసీమ క్షామపీడితుల సహాయార్థం విరాళ సేకరణకు కృషిచేయవలసిందిగా మామిడి వెంకటేశ్వరరావు, చలంచర్ల సన్నేశ్వరరావు, ఆలపాటి శ్రీరామమూర్తి, ఆలపాటి వెంకటరత్నం గార్లను కోరుతూ నిన్న నిక్కడ డా॥కొవ్విడి కేశవరావుగారి అధ్యక్షతను సమావేశమైన స్థానిక గాంధీ సేవాసమితి కార్యవర్గ సభ్యులు తీర్మానించారు. డా॥ తేతిలి సత్యనారాయణమూర్తి, దామోజీపురపు మాధవరావు, దామోజీపురపు లక్ష్మీనరసమ్మగార్లు తలాఒక బస్తా బియ్యం, వెలగల దానిరెడ్డి, దామోజీపురపు నారాయణమ్మగార్లు చెరి ½ బస్తా బియ్యం, చిట్టు, తెప్పున విరాళమీయ వాగ్దానంచేశారు.

రాయలసీమలో క్షామం శాశ్వతంగా తొలగిపోవటానికి, పులిచింతిల, సిద్ధేశ్వరం, నందికొండ ప్రాజెక్టుల నిర్మాణం వెంటనే ప్రారంభించమని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

సత్వర ఆంధ్రరాష్ట్ర స్థాపనకుగాను అన్ని వర్గాలకు చెందిన ఆంధ్రవాయకులను, తెలిశ కర్ణాటకప్రాంత వాయకులను ఒక రౌండ్ టేబి

రేడియో

మార్చి 18 మంగళవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరె 8 ఆంగ్లమున వా॥.

మ॥ 1 మద్రాసు (బి) వరె 1-30 మద్రాసు (ఎ) వరె 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4 చిత్రవాణి (రి).

సా॥ 5-30 చిత్రవ సర్వాదేవి (గాత్రం) 5-50 టి. కేశవులు వయోలిన్ 6-10 స్థానిక ప్రకటనలు. వాతావరణము 6-20 గీతమంజరి (రి) 6-30 గ్రామసుల కార్యక్రమము కారవు పెనగణ (పాట) విశేషాలు. కబుర్లు జయము జయము (పాట) వ్యవసాయగోష్ఠి దరలు. వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమము గోష్ఠిగానము 7-30 నం గీత శకల 7-45 చిత్రవాణి (రి) 8 చిత్రవ సర్వాదేవి (గాత్రం) 8-30 టి. కేశవులు : వయోలిన్ 9 ఆంగ్లమున వా॥ 9-15 పరిశ్రమంలో మానవులు సూక్ష్మజీవులు ((ఆంగ్ల ప్రవంగం).

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం 7-15 తమిళమున వా॥ 7-30 టి. పి. పైద్యనాథన్ 8 ఆంగ్లమున వా॥.

మ॥ 12-30 ఎల్. సాంబశివన్ (గాత్రం) 1 మహిళామండలి ఇల్లెలో చక్కన (వర్లె పాట) మనము చేయదగినది (ప్రవంగం) వార్తా సమీక్ష 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వా॥ 1-50 పిల్లల సంగీతం 2 తమిళమున వా॥ 2 10 మద్రాసు (బి) వరె 4 మద్రాసు (బి) వరె 4 30 పాశ్చాత్య సంగీతము.

సా॥ 5-30 ఎ. ఎల్. సుగుణ 6-30 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము వాణిజ్య వా॥ (ఆంగ్లమున) 6-20 కె. ఎ. మధ్రాక్షణ్యం (గాత్రం) 7 గీతమంజరి (రి) 7-15 తమిళమున వా॥ 7-30 మాక్వీన్ జానపద గేయాలు (తమిళ (ప్రవంగం) 7-45 ద్వారం వెంకటస్వామినాయుడు : వయోలిన్ 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీపాఠము 9-30 మద్రాసు (బి) వరె 10 వాద్యసంగీతము (రి).

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానము (రి) 7-30 మద్రాసు (ఎ) వరె.

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మద్రాసు (ఎ) వరె 1 గీతమాలిక (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 పిల్లల సంగీతం (రి) 1 50 తెలుగున వా॥ 2-పారంగి నియ విద్యాం సుడు 2-15 కె. యస్. మునివెంకటప్ప : (వీణ) 4 కాంత (గాత్రం) 4-30 మద్రాసు (ఎ) వరె.

సా॥ 5-30 మద్రాసు (ఎ) వరె 6-20 విజయలక్ష్మి (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం కారవుపెనగణ (పాట) విశేషాలు. కబుర్లు జయము జయము వ్యవసాయగోష్ఠి 7 తెలుగున వా॥ 7.15 గ్రామస్థుల కార్యక్రమం గోష్ఠిగానం 7 30 భాషాసేవ పాశ్చాత్యుల గెలెపే ప్రవంగం 7 45 మద్రాసు (ఎ) వరె 9-15 ఇరవదాంద్వయంవరం (తమిళనాటక) 9 30 మనస్కార్లే ఎస్ వరదరాజన్ 10 మద్రాసు(ఎ) వరె.

హైద్రాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 డి. వెంకటాచారి 7-45 టి. సూర్యకుమారి (రి) 8 ఆంగ్లమున వా॥ 8-15 గేయమాం (రి) 8 30 ఊహేఅరి (గాత్రం) 8-40 బాపూరావ్ 9 ఉర్దూలో వా॥.

మ॥ 12-30 గీర్ నంసాన్ (రి) 12.50 మహారాష్ట్రమున వా॥ 1 మురళి వాల్యేమ్(రి) కదంబము (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గీతమంజరి (రి) 1-50 తెలుగున వా॥.

సా॥ 5.30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6-10 సానిక ప్రకటనలు 6.20 జహేర్ ఆపీ (గాత్రం) 6-30 కె. వెంకటాచారి 6-45 గ్రామసీమ దితవళి యు. కృష్ణమూర్తి 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ మధురనిధి రికార్డులతో హరిగిన కథ విశేషాలు మార్కెట్‌దరలు తావరణము 7-45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8-15 నా జీవితానుభవము మునిమాణిక్యం నరసింహారావు 8-30 బాపూరావ్ (గాత్రం) 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9.30 ముషారియా.

కడపలో వేయిమంది స్కూలు పిల్లలకు మధ్యాహ్న భోజనం

కడప, మార్చి 11: అంతర్జాతీయ "యునిసెఫ్" సంస్థవారు భారత రెడ్ క్రాస్ సంఘం ద్వారా యీ జిల్లాలోని బడిపిల్లలకు మధ్యాహ్న పుభోజనం వుచితంగా పెట్టించేవి ఏర్పాటు చేశారు. ఈ జిల్లాకు రెడ్ క్రాస్ సంఘం బస్తా 1 కి 66 మద్రాసు పడుల బియ్యంవున్న 62 బస్తాలు యిచ్చారు. ప్రస్తుతానికి యీ పట్టణంలో వున్న అన్ని మునిసిపల్ ఎలిమెంటరీ స్కూళ్ల విద్యార్థులకు, సెంట్ జోసెఫ్ అనాథ శిశుమందిరం, లండన్ మిషన్ కమ్యూనిటీ అనాథ శిశుమందిరం, ముస్లిం అనాథ శిశుమందిరం, గుడ్డి పిల్లల స్కూలు తాలూకు వసతిగృహం, హరిజన హాస్టల్ బాల బాలికలకు యీ నిరాళం వినియోగిస్తున్నారు. మొత్తం వేయిమంది బాల బాలికలకు 4 ఔన్సుల సాంబారు అన్నమో, పెరుగు అన్నమో వుచితంగా రోజుకు ఒకసారి లభిస్తున్నది. వండి వడ్డించేపని ప్రస్తుతం పురపాలక సంఘం జరిపిస్తున్నది. ఇందుకయ్యే రు. 2 వేల ఖర్చును పురపాలక సంఘం తానే భరిస్తున్నది. ఆదివారాలు, స్కూలు సెలవులుపోను, వేసవికి పాఠశాలలు మూసివేసేలోగా మొత్తం 45 రోజులపాటు యీ అన్నదానం జరుగుతుంది.

జిల్లాకలెక్టరు సి. వి వేకానంద మూర్తిగారు జిల్లా మండలిలో యీ అన్నంపెట్టే కేంద్రాన్ని ఒకదానిని నిన్న ప్రారంభింపచేశారు. మాసపేటలోకూడా నిన్ననే మరొక కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖాధికారి ప్రారంభింపచేశారు. (స్వ. వి.)

ఉమామహేశ్వర పంచాయతీ బోర్డు అధ్యక్షుని హత్య

తాడేపల్లిగూడెం, మార్చి 12:— ఉమామహేశ్వరం పంచాయితీ బోర్డు అధ్యక్షులైన కిలారి కోటయ్యగారిని, యీ నెల 8 వ తేదీన ఎవరో హత్య చేశారు. శవాన్ని పంచాయితీ నిమిత్తం యిక్కడికి తీసుకొనివచ్చారు. పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

కిలారి కోటయ్య దొరగారు యిదివరలో, తాడేపల్లిగూడెం తాలూకా కాంగ్రెసు కార్యదర్శిగాను, పశ్చిమ గోదావరి జిల్లాకాంగ్రెసు సభ్యులుగాను తాలూకా కిసాన్ సంఘ సభ్యులుగాను పని చేశారు.

ఇటీవలే ప్రజాసార్టీలో చేరి, యీ జిల్లా ప్రజాపార్టీ కార్యవర్గ సభ్యులైనారు. తాడేపల్లిగూడెం అర్బన్ బ్యాంకు డైరెక్టరుగా గూడా పనిచేస్తున్నారు. వీరి వయస్సు సుమారు 40 సం. రాలు.

మంత్రుల కార్ల క్రింద ఖర్చు

మదరాసు, మార్చి 15 : 1946 నుండి మంత్రులు ఉపయోగం నిమిత్తం రు 3,70,214 లు ఖర్చుతో 38 కారు కొనబడినవని నేడు కవున్సిల్లో శ్రీ ఎ. బి. షెట్టిగారు శ్రీ ఆర్. నూర్యనారాయణరావుగారికి తెలిపారు.

అమ్మేముందు ఏ కారు ఎన్నాళ్లు పనిచేసిందో తెలిపి 22 కార్లనుఅమ్మట వల్లరు 1,41,247 లు తిరిగి వచ్చిందని మంత్రిగారు అన్నారు. ఒక్కొక్క కారుక్రింద ఈ ఆరేళ్ళలో ఎంతఖర్చు పెట్టింది తెల్పటం కష్టమని చెప్పారు.

ప్రజల శ్రేయోభివృద్ధికి పత్రికల తోడ్పాటు

కోటంరాజు రామారావుగారి ప్రసంగం

మద్రాసు, మార్చి 16: "పత్రికా రచన అన్నివృత్తులవలె సామాన్యమైన వృత్తికాదు. అది ఒక కళ: దానిని సాధించడానికి ప్రత్యేకమైన పరిశ్రమ, చక్కని శుద్ధరూపు, గట్టికృషి అవసరం" అని శ్రీ కోటంరాజు రామారావుగారు నిన్న సాయంత్రం త్యాగరాయనగరంలో మద్రాసు సాంఘిక సాంస్కృతికసంఘ ఆధ్వర్యాన జరిగిన సభలో పత్రికా రచనమనుగూర్చి ఉపన్యసిస్తూ చెప్పారు. డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు అధ్యక్షత వహించారు. సంఘాధ్యక్షులు దొర్బల శోభనాద్రి శాస్త్రిగారు సభా సదులందరికీ స్వాగతమిచ్చి, అధ్యక్షులను, ఉపన్యాసకులను సభవారికి పరిచయం చేశారు.

శ్రీ కోటంరాజు రామారావుగారు మాట్లాడుతూ ఇల్లా అన్నారు:— "ఆంధ్రదేశంలో పత్రికలు వృద్ధిలోకి రావాలంటే ప్రజలకు తెలివారి పత్రికలంటే అపూర్వమైన ఆసక్తి అవసరం. దేశాభిమానం ఉండాలి. 1914 లో శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావుగారు ఆంధ్రపత్రికను ప్రారంభించి దీక్షతో నడుపుకువచ్చారు. మన పత్రికలను మనం అభిమానించాలి. పత్రికలూ కాలానుసారంగా మారుతూ, ప్రజల అభిరుచులను కనిపెట్టి ఆధునిక పద్ధతులతో నిర్వహింపబడాలి. డబ్బుగడించడానికి భారతదేశంలో నుటుకు సామాన్యంగా పత్రికారచన ఒక వృత్తిగాదు. దేశసేవాదృష్టి ఉండాలి. పత్రికా రచయితలు ప్రత్యేక శాస్త్రాల్లో, విషయాల్లో నిష్ణాతులై ప్రజ్ఞాన్వితులుగా భాసిల్లాలి. విదేశాలతో పోల్చినప్పుడు మన దేశంలో పత్రికా రచయితల స్థితి చాలా హీనంగా ఉంది. ఈ పరిస్థితి మారాలి. పత్రికా రచయితల పరిస్థితిని పరిశీలించడానికి ఒక విచారణ సంఘాన్ని నియమించాలని మేము కోరాము. భారతి ప్రధాన మంత్రి పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు అందుకు సమ్మతించారు. పత్రికా రచయితలు ఏకమై సంఘీభావంతో, సహకార కృషి చేస్తేగాని విమోచనలేదు. ఆంధ్రులు తమ దేశస్థులు పెట్టిన పత్రికలంటే భక్తి శ్రద్ధలతో ఆదరించి, గౌరవించి పోషించాలి. మన దేశంలో పత్రికలు పాకిపడాలంటే దేశంలోనే పత్రికలకు కావలసిన కాగితం ఉత్పత్తి కావాలి. ఆధునిక యంత్రాలు రావాలి మన వార్తా సంఘాలు మనదేశంలో గాక ఇతరదేశాల్లోగూడా పెట్టి సమర్థంగా నిర్వహించాలి. చౌకగా పత్రికలు సాకకులుపడుంచి పత్రికా రచయితలుగా చేర్చుకొనేవారికి నుంచి శిక్షణ ఇవ్వాలి. పత్రికలలో మేనేజిమెంటు సమర్థులైనవారు సుశిక్షితులైనవారు నిర్వహించాలి. పోరోహిత్యానికి వాడకట్టే సరియైన శిక్షణ లేకపోతే వ్యవహారం సాగదుగదా (నవ్వు) పత్రికలు మంచి కట్టుబాటుతో, శీలంతో దేశంయొక్క సర్వతో ముఖాభ్యుదయానికి పనిచేయాలి. ప్రజల బలంతో ప్రజాకల్యాణానికి పత్రికలు ఎంతో తోడ్పడవచ్చు."

డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు మాతృభాషలో నమ్మకము, విశ్వాసము, పట్టుదల ఉంటే దేశాభిమానం అప్పుడే వస్తుందన్నారు.

"ఏ భాషకు ఉండే ప్రణితి, ప్రత్యేకత, ప్రకర్షత అభాషకు ఉంటాయి. 'ఆనందం' అనే తెనుగులో మాటకు ఇంకో భాషలో సమానమైన మాటలేదు. తెనుగు భాషలో ఉండే సంస్కృతి ఏమి, తార్కాణాలేమి, భారతిభాగవతాదుల ఉపాఖ్యానాలేమి, వాటి స్వారస్యం వాటిదే. గ్రామాల్లో వాడేభాష వేరు. పట్టణభాష వేరు. ఆంగ్లభాషలో ఉన్న శాస్త్రాలు తెనుగులోకి తేలేమనవచ్చు. అందుకు కొంతికాలం పడుతుంది. వీదేనా ఒకభాషలో ప్రావీణ్యం సంపాదిస్తే మిగతా భాషలు కృషిచేస్తే సులభంగా వస్తాయి పత్రికా రచయితలు సత్యవ్రతులు కావచ్చు. సత్యాన్ని అప్రియంగా చెప్పరాదు. శ్రీరామచంద్రుని ఆదర్శం హితవాక్, మధురవాక్, ప్రియవాక్ అయినందువల్ల నే. సత్యాన్ని మృదువుగా చెప్పవచ్చు. ఆంధ్రులు అహంకారాన్ని, దురాశాఖర్చుచేసే లక్షణాన్ని విసర్జించి కార్యదక్షతను అలవర్చుకోవాలి. మనం నిరంతర కృషితో పైకివచ్చి మన సంస్థలను వృద్ధిలోకి తెచ్చుకోవాలి"

నూనెగింజల మార్కెటు పరిస్థితిలో మెరుగు

మదరాసు, మార్చి 15: నూనెగింజల బజారు గత పదిరోజులకన్న కొంచెం మెరుగుగ వుందని నూనెగింజల వ్యాపారమండలి అధ్యక్షుడు శ్రీ మద్దసుందర్నంగారు ఇవ్వాళ తెలియజేశారు. ధరలు కొంచెం లేచాయనీ త్వరలో ధరలు ప్రస్తుతపు స్థాయిలో నిలబడవచ్చని అన్నారు.

ఇవ్వాళ వేరుశెనగ రెడీ రు. 125 లు వేరుశెనగనూనె (రెడీ) రు. 240 ల వరకు వుంది.

ఆవాంఛనీయమైన స్పెక్యులేషన్ ప్రధాన వర్తక కేంద్రాలలో అమితవ్యాపారంవల్ల ఇటీవల ధరల ఆకస్మిక మార్పుకు కారణాలని శ్రీ మద్ది సుందర్నంగారు పేర్కొన్నారు. మరల ఇటువంటి అవాంతరం సంభవించకుండా వ్యాపారస్తులు క్రయ విక్రయాలను జాగ్రత్తగ చేయాలనికూడా సూచించారు.

సలహాదారు నియామకానికి కేరళకాంగ్రెసు ప్రముఖుల నిరసన

అధికార స్వీకారానికి ప్రముఖుల ప్రసన్నాహాలు

త్రివేంద్రం, మార్చి: కేరళ రాష్ట్రానికి కేంద్ర సలహాదారును నియమించినందుకు త్రివేంద్రం జిల్లా కాంగ్రెసు కార్యవర్గం నేడు భారత ప్రభుత్వాన్ని నిరసించింది. ఈ తీర్మానం రాజప్రముఖ్, కేరళ కాంగ్రెస్ అధ్యక్షుడు, కేరళ ముఖ్యమంత్రి భారతి ప్రధాని, సంస్థాన శాఖ మంత్రి, అఖిల భారతి కాంగ్రెసు అధ్యక్షులకు పంపబడుతుంది.

కేరళలో ఏర్పడిన ప్రజాప్రభుత్వం మీద స్వారీ చేసే సలహాదారు నొకర్ని నియమించటానికి భారతి ప్రభుత్వం నిశ్చయించినందుకు ఈ సంఘం చాలా విచారిస్తున్నది. విద్య, రాజకీయ పరిజ్ఞానం, శాసన నిర్మాణాను భావం మొదలైన వాటిలో దేనికీ పనుదీయని ఈ అభ్యుదయ రాష్ట్రంలో ఇటువంటి చర్య అభ్యుదయ రాష్ట్రాన్ని పీక నులమటయే అవుతుంది. కాబట్టి భారతి ప్రభుత్వం వెంటనే తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి"

ఈ సలహాదారు నియామకానికి నిరసన వెల్లడించే నిమిత్తం త్రివేంద్రం కాంగ్రెసు నాయకులు 16వ తేదీన బహిరంగ సభను ఏర్పాటు చేశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖరపిళ్లై మార్చి 18వ ఎసెంబ్లీ కాంగ్రెసుపార్టీ సమావేశమయి నప్పుడు అందులో పై తీర్మానాన్ని ప్రతిపాదిస్తానని వెల్లడించారు.

యునైటెడ్‌ఫ్రంట్ కృషి

మెజారిటి లేకపోయినప్పటికీ కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఏర్పరచటంతో పీపుల్స్ డెమొక్రటిక్ ఫ్రంటును కాంగ్రెసేతరవర్గాల సహాయంతో ఏర్పాటుచేసి, కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని నెలకొల్పటానికి యునైటెడ్ లెఫ్టిస్టుఫ్రంట్ తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నది. యునైటెడ్ ఫ్రంట్ అగ్రనాయకులు నిన్నరాత్రి ప్రత్యేక సమావేశం జరిపారు.

ఈ నాయకుల్లో ఒకరయిన జాన్ మంజూరన్ పి. టి. ఐ. విలేఖరికి ఈ కిందిఅంశాలు తెలియజేశారు:

"యునైటెడ్ ఫ్రంట్ కార్యక్రమంలో పెద్దమార్పులేమీ లేకుండానే, తిరువాన్కూర్ తమిళ కాంగ్రెస్ సభ్యులు 8 మందీ దానిని సమర్థించటానికి అంగీకరించారు. తిరువాన్కూర్ తమిళ కాంగ్రెసు ప్రతినిధులు 8 మందీ, స్వతంత్రుల్లో అధికసంఖ్యాకులూ, సోషలిస్టు సభ్యుల్లో కొందరూ మాతో సహకరిస్తారు. కాంగ్రెసుకు ఉన్న 44 సంఖ్యకు ప్రతిగా పీపుల్స్ డెమొక్రటిక్ ఫ్రంటులో 51 మంది ఉంటారు. లెఫ్టిస్టుఫ్రంటులో కమ్యూనిస్టులకూ; తిదితిరులకూ అభిప్రాయభేదాలున్నవన్న వార్తలను బూర్జువాపత్రికలు రుద్దుతోంటే చెప్తున్నవి."

కనీస కార్యక్రమానికి ఆమోదం

కాంగ్రెసేతర ఎం. ఎల్. ఏ. లు కన్యాకుమారి అగ్రందన్గర జరిపిన సమావేశఫలితాలను అధికారరీత్యా నేడొక ప్రకటన వెలువడ్డది.

"యునైటెడ్ లెఫ్టిస్టు ఫ్రంటు, పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (స్వతంత్ర సభ్యులు కొత్తగా ఏర్పాటుచేసింది), తిరువాన్కూర్ తమిళ కాంగ్రెసులకు చెందిన 51 మంది శాసనసభ్యులు కాంగ్రెసు ప్రతికూలపక్షంగా వ్యవహరించటానికీ, కనీస కార్యక్రమాన్ని అనుసరించటానికి ఏకగ్రీవంగా నిశ్చయించినవి. ఈ కనీస కార్యక్రమం ఆయా పార్టీల ఆమోదానికి పంపబడుతుంది."

ఆ కార్యక్రమంలో ఈ కింది అంశాలు ఉన్నవి:

(1) ప్రత్యేక కేరళ రాష్ట్రాన్ని నెలకొల్పాలి. కేరళలోని తమిళప్రాంతాలను మద్రాసులోని తమిళప్రాంతాలలో కలిపివేయాలి. (2) హిందీనినిర్బంధంచేయకూడదు (3) జమీందారీలను రద్దుచేయాలి (4) మిడిల్ స్కూల్ వరకూ నిర్బంధ ఉచితవిద్యను ప్రవేశపెట్టాలి (5) ఉచిత వైద్యసహాయం ఉండాలి (6) గృహసహాయం చేయాలి. (7) అమ్ముకంపన్ను తొలగించాలి. (8) ప్రజలకు సంపూర్ణ పౌరహక్కులను ఇవ్వాలి.

ఈ సమావేశంకూడా కేంద్ర సలహాదారు నియామకాన్ని నిరసిస్తూ తీర్మానించింది.

బాపినీడుగారు

మదరాసు, మార్చి 16: ఈ నెల 17 వ తేదీన న్యూఢిల్లీలో జరిగే కుటీర పరిశ్రమల బోర్డు సమావేశంలో పాల్గొనే నిమిత్తం మదరాసు ఇండస్ట్రీస్ అసోషియేషన్ కార్యదర్శి గవర్నమెంటు విప్ అయిన శ్రీ మాగంటి బాపినీడుగారు ఇవ్వాళ రాత్రి విమానంలో ఢిల్లీవెళ్ళి 19 తేదీ ఉదయానికి తిరిగి వస్తారు.

డె. కృష్ణారావుగారు

మదరాసు, మార్చి 16: ఐక్యరాజ్యసమితికి 'లీగల్ ఆఫీసర్'గ వుంటున్న బందరు వాస్తవ్యులు శ్రీ కూనపరెడ్డి అచ్చయ్యనాయుడుగారి కుమారుడు శ్రీ కె. కృష్ణారావు బి. ఎ. యల్. యల్. బి., బారిస్టర్లుగారు 15 తేదీన న్యూయార్కునకు పయనమై వెళ్లారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం

పట్టభద్రుల సమావేశంలో విమర్శలు

హైదరాబాదు, మార్చి 16: ఉస్మానియా విశ్వవిద్యాలయపు పెత్తనాన్ని సంస్థాన ప్రభుత్వంనుంచి తెప్పించితిమనైన పేసుకొని, దానిని హిందీ విశ్వ విద్యాలయంగా రూపొందించి నడిపించవలెనన్న భారతి ప్రభుత్వ సంకల్పాన్ని నేడు జరిగిన ఉస్మానియా పట్టభద్రుల ప్రత్యేక మహాసభలో పలువురు ఉపన్యాసకులు తీవ్రంగావిమర్శించారు. ఉస్మానియా పట్టభద్రుల సంఘ అధ్యక్షుడు అప్పారావుగారు ఈసభకు అధ్యక్షత వహించారు. విశ్వవిద్యాలయ అభ్యుదయంలో అత్యాసక్తి కలిగిన ఉస్మానియా పట్టభద్రులకు దాని భవిష్యన్నిర్ణయ విషయంలో అభిప్రాయమిచ్చేహక్కు తిప్పక ఉన్నదని ఆయన చెప్పారు. ఈ అధికార పరివర్తనకు అమితవిచారం వల్లడిస్తూ, ప్రజాభిప్రాయం తెలుసుకోనిదే ఈ విషయంలో ఎట్టి తుది నిర్ణయానికీ రారాదని నందగిరి వెంకటరావుగారు ఒక తీర్మానాన్ని ఉపపాదించారు. అన్వాదాలీ ఖాన్‌గారు బలపరిచారు.

కమ్యూనిస్టు నాయకుడు మక్దుం మెహియుద్దీన్ గారు మాట్లాడుతూ, "హైదరాబాదు ప్రజలు తమ సొంతి డబ్బుతో నిర్మించి, పెంచి, పెద్దచేసిన విశ్వవిద్యాలయాన్ని వారి సమ్మతి లేకుండా తీసుకోవడానికి కేంద్రప్రభుత్వానికి హక్కులేనేలేదు"దని వాదించారు.

తీర్మానాన్ని ఆమోదిస్తూ శ్రీ జి. గానూ, అక్బరాలీఖాన్, పైశివరామశాస్త్రి, ఖుంజేరావు, ఎ. జె. దీక్షిత్ మొదలైన ఇంకా కొందరు మాట్లాడారు.

డెమోక్రటిక్ అఖిలభారత సంస్థతో పీపుల్సు పార్టీ విలీనం

హైదరాబాదు, మార్చి 14 : డెమొక్రటిక్ పీపిల్సు పార్టీ అఖిల భారతవామ సోషలిస్టు వర్గంలో లీనమయ్యే విషయం రేపు 17 వ తేదీనాడు ఢిల్లీలో జరగనున్న ఉభయసంస్థల ప్రతినిధులసమష్టి సమావేశంలో చర్చింపడుతుందని డి. పి. పార్టీ కార్యదర్శి యస్. సత్యనారాయణ రెడ్డిగారు ఇవ్వాళ ఇక్కడ విల్లడించారు. యీ విషయం పరిశ్రమించడానికై రమ్మని వామసోషలిస్టు వర్గ నాయకురాలైన శ్రీమతి అరుణా ఆసఫాలీ సత్యనారాయణ రెడ్డిగారిని ఆహ్వానించింది. దాని మేరకు రెడ్డిగారు రేపు ఢిల్లీకి బయలుదేరుతున్నారు.

బీహార్ బడ్జెట్

1.38 కోట్ల తగులు

పాట్నా, మార్చి 14 : బీహారు ఆర్థిక శాఖామంత్రి డాక్టర్ అనుగ్రహనారాయణసిన్హా ఈ రోజున రాష్ట్రశాసన సభలో 1952-53 బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 1952-53 లో 1,33,00,000 రూపాయలు తగులు ఏర్పడినట్లు ఆ బడ్జెట్‌లో అంచనా వేయడమైనది. పన్నుల విషయమై బడ్జెట్‌లో ఎట్టి కొత్త ప్రతిపాదనలు జరగలేదు.

తగులు ఏవిధంగా భర్తీచేసుకు నేది కొత్తగా ఏర్పడే ప్రభుత్వం పరిశీలించవలసి ఉంటుంది. ఈ తాత్కాలిక బడ్జెట్‌లో ముఖ్యాంశాలు ఇవి:—

సంవత్సర ప్రారంభంలో నిలువ— 2 కోట్ల రూపాయలు. ఆదాయం— 28.42 కోట్లు. వ్యయం-28.80 కోట్లు. ఋణాలతో కలుపుకొని పెట్టుబడులకు అయ్యే వ్యయం-9కోట్లు. భారతి ప్రభుత్వం ఇచ్చేఋణం.4కోట్లు. పెట్టుబడులకు అయ్యే వ్యయంలో లోటు 5 కోట్లు. మొత్తం లోటు-6.38 కోట్లు. యుద్ధానంతర నిధినుంచి తీసుకొనే మొత్తం 3 కోట్లు. భర్తీ చెయ్యడానికి మార్గం సూచించకుండా ఉన్నలోటు-1.38 కోట్లు.

1951-52 రివైజ్ చేసిన అంచనాలు ఇవి:—ఆదాయం—28 42 కోట్లు. వ్యయం—29.80 కోట్లు.

వామపక్ష సోషలిస్టుల సమావేశం

ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, మార్చి 15: వామపక్ష సోషలిస్టువర్గం మూడురోజుల పాటు సమాలోచన జరపటానికి నేడిక్కడ ప్రారంభించింది. శ్రీమతి అరుణా ఆసఫ్‌అలీ, బాబూరావ్ జగతాప్, బి. ఎస్. వర్గోల్కర్, రామనారాయణ్ ఉపాధ్యాయ, హర్నాభాయ్ సింగ్ మొదలైన ప్రముఖులు 33 మంది సమావేశానికి హాజరయినారు. వర్గోల్కర్ సమావేశానికి అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు.

నేటి సమావేశంలో వివిధ ప్రాంత ప్రతినిధుల నివేదికలు చర్చించబడ్డవి.

హైదరాబాద్ డెమొక్రటిక్ పీపుల్స్‌పార్టీ కార్యదర్శి నారాయణరెడ్డిగారు రేపు ఇక్కడికి వస్తున్నారు. తమ పార్టీని ఐక్య వామపక్ష సంస్థలో జేర్చే విషయంమీద ఈయన చర్చిస్తారు. ఈ డెమొక్రటిక్ పీపుల్స్ పార్టీ హైదరాబాద్ ఎన్నికల్లో పీపుల్స్ డెమొక్రటిక్ ఫ్రంటుకు నాయకత్వంవహించింది.

ఒకే కాన్పుకునల్గురు బిడ్డల జననం

బరంపురం సమీప గ్రామంలో సంఘటన

బరంపురం: మార్చి 15: ఇటటికి 35 మైళ్ల దూరంలో ఉన్న కూపిలా గ్రామంలో, ఒక పడవవానిభార్య, ఒకే కాన్పులో ఇద్దరు మగశిశువులను, ఇద్దరు ఆడశిశువులను ప్రసవించినది. ఈ నల్గురులో యిద్దరు గర్భంలోనే చనిపోయి బయట పడ్డారు. మిగతా యిద్దరు బ్రతికేఉన్నారు. (పి టి. ఐ.)

క్రీడా రంగం

నేషనల్ హాకీ చాంపియన్‌షిప్

కలకత్తా, మార్చి 15: కిందటిసారి నేషనల్ హాకీ చాంపియన్‌షిప్ పోటీలో విజయంపొందిన తూర్పు పంజాబుజట్టు నేడిక్కడ అదే చాంపియన్‌షిప్పుకు జరిగిన సెమి ఫైనల్స్ పోటీలో విజయంపొంది, ఫైనల్స్ పోటీకి అర్హత సంపాదించింది. ఈ జట్టు బొంబాయిజట్టును మూడు గోలులతో ఓడించింది. బొంబాయిజట్టు ఒక్కగోలుకూడా చేయలేకపోయింది.

సర్వీసెస్, బెంగాల్‌జట్లకు జరిగిన సెమి ఫైనల్స్‌లో గెలిచినజట్టు ఫైనల్స్‌లో పంజాబుజట్టుతో పోటీ చేయవలసిఉన్నది.

పంజాబ్ జట్టు—రాంప్రకాశ్, తిలోచన్‌సింగ్, ధరంసింగ్, గురుచరణ్ సింగ్, సాహిబ్‌సింగ్, దారూ, రాంస్వరూప్, బక్షిసింగ్, బల్బీర్ సింగ్, ఉధాంసింగ్, రఘుబీర్ లాల్.

బొంబాయి జట్టు — పింటో, కార్వాల్‌హో, జెంటిల్, పెరుమాళ్, అమీర్ కుమార్, మాక్సీవాజ్, గోమెజ్, వుడ్‌కాక్, జెడమెల్లో, ప్రగాంజా, ఫర్నాండెజ్.

యూరప్ హెవీవెయిట్ బాక్సింగ్ చాంపియన్

లండన్, మార్చి 15: కొత్తగా బ్రిటిష్ హెవీవెయిట్ చాంపియన్‌స్థానం సంపాదించిన జానీ విలియమ్స్ యూరప్ హెవీవెయిట్ చాంపియన్‌షిప్ పోటీలో జర్మన్ చాంపియన్ హైంట్స్‌వాయి హాస్‌ను ఎదుర్కొవాలని యూరపియన్ బాక్సింగ్ యూనియన్ నిశ్చయించింది. వాయి హాస్ ప్రస్తుతం యూరపియన్ చాంపియన్‌గా ఉన్నాడు.

బాక్సింగ్‌లో రష్యన్ ప్రావీణ్యం

మాస్కో, మార్చి 15: 7 రోజుల పాటు ఇక్కడ జరిగిన తూర్పు యూరప్ బాక్సింగ్ పోటీలు నేడు పూర్తి అయినవి. ఇందులో సోవియట్ యూనియన్ 56 పాయింట్లు సంపాదించి మొదటి స్థానం సంపాదించింది.

దాదాపు పోటీలో పాల్గొన్న హంగరీ, రుమేనియా, పోలెండ్, జర్మనీ, బల్గేరియా, జెకోస్లవేకియా మొదలైన దేశాల ప్రతినిధులందరినీ సోవియట్ యూనియన్ ఓడించింది. ఈ దేశాలన్నీ బాక్సింగ్‌లో నైపుణ్యం గలవి. అందులోనూ పోలెండ్, హంగరీ మొదలైనవి అంతర్జాతీయ ప్రఖ్యాతిని పొందిన దేశాలు. వీటినే ఓడించిన సోవియట్ యూనియన్ ప్రపంచ ఒలింపిక్ పోటీలో నే ప్రథమస్థానం వహించవచ్చునని క్రీడారంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

ఒక్కొక్క దేశానికి మొత్తం 60 పాయింట్లు వచ్చే అవకాశం ఈ పోటీలో ఉన్నది. వివిధ దేశాలకూ యీ విధంగా వచ్చినవి — రష్యా 56, పోలెండ్ 35, హంగరీ 31, రుమేనియా 20, బల్గేరియా 20, జెకోస్లవేకియా 18, జర్మనీ 18.

ప్రెసిడెన్సీ హాక్కోర్ట్ టెన్నిస్

మద్రాసు, మార్చి 15: మద్రాసు కాస్మాపాలిటన్ క్లబ్బువారు ఇక్కడ జరుపుతున్న ప్రెసిడెన్సీ హార్డ్‌కోర్ట్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలో యీ వేళ డబుల్స్‌ఫైనల్స్ జరిగింది. ఆర్. కృష్ణన్, టి. కె. రామనాథన్‌లు ఎస్. నిష్టబామాన్, ఎన్. రామారావులను ఓడించారు. (3-6, 6-3, 8-6, 6-4.)

రామారావు 10 సంవత్సరాలకు తిరవాతి మళ్ళీ ఈ వేళ మద్రాసులో ఆడారు. యీ ఆటలో నలుపరూ యెంతో ప్రతిభా చూపించారు.

మిక్స్‌డ్ డబుల్స్ సెమిఫైనల్స్‌లో మిసెస్ హాలీ, పి. శేషాద్రి మిసెస్ సింగ్, ఎన్. రామారావులను ఓడించారు (6-2, 6-4) శ్రీల సింగిల్స్ సెమిఫైనల్స్‌లో మిసెస్ హాలీ మిసెస్ లాబోను ఓడించారు. (6-0, 6-0.)

కొన్ని పత్రికలపై కాశ్మీర్ నిషేధాజ్ఞ

జమ్మూ, మార్చి 13: ఢిల్లీ దైనిక పత్రిక 'ప్రతాప్', ఢిల్లీ వారపత్రిక 'ఆర్గనైజర్', జలంధర్ పత్రిక 'హిందూ' మధ్య 12 నుండి కాశ్మీర్‌లోనికి ప్రవేశించరాదని కాశ్మీరు ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

రిజర్వు ఫారెస్టుల కొట్టివేత

కవున్సిల్లో ప్రభుత్వ విధాన వివరణ

మదరాసు, మార్చి 15: గ్రామోద్ధరణ మంత్ర